చైతన్యరథం





# టూరిజానికి కొత్త రెక్కలు

- నీటిపై తేలుతూ.. గాలిలో ఎగురుతూ..!
- పర్యాటక రంగంలో ఎన్డీయే ప్రయోగాలు
- టూరిజానికి పరిశ్రమ హోదానిచ్చే ప్రయత్నం
- నేడు విజయవాడ -శ్రీశైలం మధ్య 'సీ ప్లేన్'
- పున్నమిఘాట్‌లో ఆవిష్కరించనున్న చంద్రబాబు
- అదే ప్లేన్‌లో శ్రీశైలానికి ప్రయోగాత్మక ప్రయాణం
- త్వరలో రెగ్యులర్ సర్వీస్ నడిపేలా చర్యలు
- విజయవంతమైన ట్రయల్ రన్..
- బీచ్ ఫెస్టివల్స్‌తో బీచ్ టూరిజంపైనా దృష్టి
- 20 శాతం ఉద్యోగాల కల్పనకు సర్కారు యోచన



అమరావతి (చైతన్య రథం): ఏపీ టూరిజానికి పరిశ్రమ హోదా కల్పించి.. ప్రయోగాత్మక చర్యలతో పర్యాటక రంగానికి పూర్వ వైభవం తెస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు కొద్దిరోజుల క్రితమే ప్రకటించారు. గత సెప్టెంబరు 27, ప్రపంచ పర్యాటక దినోత్సవాన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనకు అనుగుణంగా ఒక్కో అడుగూ పడుతోంది. ఐదేళ్ల వైసీపీ అసమర్థ పాలనలో నిర్వీర్యమైన పర్యాటక రంగానికి జవసత్వాలు అందించి.. అద్భుత విజయాలు అందుకోవడానికి ప్రభుత్వం ప్రణాళికా రచనలో నిమగ్నమైంది. ఐదేళ్ల పాలనాకాలంలో రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఎన్డీయే సర్కారు.. సాహసోపేత నిర్ణయాలే తీసుకుంటుంది. అందులో భాగంగానే -ఏపీ టూరిజంలో విప్లవాత్మక నిర్ణయాలు, ప్రయోగాలకు శ్రీకారం చుడుతుంది. ఇందులో భాగంగానే -పర్యాటక రంగంలో మరో అద్భుత ఆవిష్కరణకు విజయవాడ పున్నమి ఘాట్ వేదికైంది. విజయవాడ నుంచి శ్రీశైలంమధ్య 'సీ ప్లేన్' ప్రయోగాన్ని ఎన్డీయే సర్కారు నేడు ఆవిష్కరిస్తోంది. డీ హవిల్లాండ్ ఎయిర్ క్రాఫ్ట్ సంస్థ రూపొందించిన 14 సీట్ల సీ ప్లేన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ప్రారంభించనున్నారు. విజయవాడ- శ్రీశైలం- విజయవాడ మధ్య సీ ప్లేన్ నడిపేందుకు అనుకూలతలపై నిర్వహించే ఈ ప్రయోగం విజయవంతమైతే రాబోయే రోజుల్లో రెగ్యులర్ సర్వీసు ప్రారంభించాలన్నది సర్కారు ఆలోచన. కృష్ణానదిలో పున్నమిఘాట్ వద్ద ఇప్పటికే ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ జెట్టీకి సర్వాంగ సుందరంగా మెరుగులు దిద్దుతున్నారు. ఇక్కడినుంచే సీ ప్లేన్ శనివారం బయలుదేరి శ్రీశైలం వెళ్లనుంది. ఇది శ్రీశైలంలోని పాతాళగంగ బోటింగ్ పాయింట్ వద్ద ఉన్న పాత జెట్టీ వద్ద దిగేందుకు తాత్కాలిక ఏర్పాట్లు చేశారు.

## ట్రయల్ రన్ సూపర్ సక్సెస్..

ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం 'సీ ప్లేన్'ను ఆవిష్కరించనున్న నేపథ్యంలో శుక్రవారం ట్రయల్ రన్ నిర్వహించారు. విజయవాడ- శ్రీశైలం సీ ప్లేన్' ట్రయల్ రన్ విజయవంతమైంది. మొదట విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుంచి 'సీ ప్లేన్' శ్రీశైలానికి చేరుకుంది. అక్కడి జలాశయం నీటిలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అనంతరం శ్రీశైలం టూరిజం బోటింగ్ జట్టీ వద్దకు సీ ప్లేన్ చేరుకుంది. ఎన్డీఆర్ఎఫ్, పోలీసు, టూరిజం, ఎయిర్ ఫోర్స్ అధికారుల సమక్షంలో ట్రయల్ రన్ నిర్వహించారు.

**కూటమి ప్రభుత్వంలో సరికొత్త ప్రయోగాలు**

ఏపీని పర్యాటకంగా, సాంకేతికంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం పలు ప్రయోగాలు నిర్వహిస్తోంది. ప్రణాళికలు రూపొంది స్తోంది. కొద్దిరోజుల క్రితమే -జాతీయస్థాయి డ్రోన్ సమిట్ నిర్వహించి.. గిన్నెస్ రికార్డులు కైవసం చేసుకుంది. ఇప్పుడు సీప్లేన్ ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. వాస్తవానికి -టూరిజం సెక్టార్‌లో అద్భుతాలు సాధించవచ్చన్న ప్రణాళికలు మునుపటి చంద్రబాబు హయంలోనే రూపుదిద్దుకున్నాయి. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో బలమైన ప్రణాళిక రూపుదిద్దుకున్నా.. తర్వాత గద్దెనెక్కిన వైసీపీ సర్కారు ఆ ప్రణాళికలను ముందుకు తీసుకెళ్లలేదు. సరికదా.. ఉన్న వ్యవస్థను, అద్భుత అవకాశాలనూ నిర్వీర్యం చేశారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో -సమీప భవిష్యత్‌లో పర్యాటక రంగంలో అద్భుత విజయాలు సాధించే దిశగా అడుగులేస్తోంది. పౌర విమానయాన మంత్రిత్వశాఖ, రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఈ 'సీ ప్లేన్' ప్రయోగం చేస్తున్నాయి. విజయవాడలోని దుర్గామల్లేశ్వర ఆలయం, శ్రీశైలం మల్లన్న ఆలయం సందర్శనకు వెళ్లే భక్తులకు సౌలభ్యంగా ఉండేలా 'సీ ప్లేన్' ప్రోగ్రాం రూపొందిస్తున్నారు. ప్రయోగం విజయవంతమైతే.. దీన్ని రెగ్యులర్ సర్వీస్ చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. శనివారం ఆవిష్కృతమవుతున్న ప్రయోగాన్ని విజయవంతం చేసి.. భవిష్యత్‌లో విశాఖ తీరం, నాగార్జునసాగర్, గోదావరి పరీవాహక ప్రాంతాల్లోనూ 'సీ ప్లేన్లు' తిప్పాలన్నది ప్రభుత్వ ఆలోచన. మలి దశలో ఆయా ప్రాంతాల్లో ఈ ప్రయోగాలు ఉండొచ్చని సంబంధిత అధికార్లు అంటున్నారు.

## ఏలూరు పోలీసులకు సీఎం అభినందనలు

ఏలూరు (చైతన్య రథం): ఏలూరు పోలీసుల పనితనాన్ని, విధి నిర్వహణపట్ల అంకితభావాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. చౌర్యానికి గురైన 251 ద్విచక్ర వాహనాలను ఏలూరు పోలీసులు స్వాధీనం చేసుకుని, 25మంది అనుమానితులను అరెస్టు చేయటం సంతోషకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ఈ కేసులను ఛేదించి బాధిత కుటుంబాలకు ఉపశమనం కలిగించడానికి సరికొత్త సాంకేతికతను ఉపయోగించడం హర్షనీయమన్నారు. సత్వర చర్యలతో ప్రజలకు సేవ చేసిన ఏలూరు పోలీసులను చంద్రబాబు అభినందించారు. నీలి ఆలివేణి అవే మహిళ తన తలసేమియా బాధిత కుమార్తెను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఉపయో గించిన స్కూటర్ గతంలో చోరీకి గురైంది. బైకును పోలీసులు స్వాధీనం చేసుకొని తిరిగి అప్పగిస్తున్నప్పుడు ఆమె భావోద్వేగాలు కదిలించాయని చంద్రబాబు అన్నారు. ఈమేరకు ఏపీ పోలీసు శాఖ 'ఎక్స్'లో పోస్టు చేసిన వీడియోను చంద్రబాబు రీట్వీట్ చేశారు. రోజు వారీ రవాణా, జీవనోపాధికి వాడే వాహనాలు చోరీకి గురైతే ఆయా కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురవుతాయన్నారు.



## బడ్జెట్‌పై కసరత్తు

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 11వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో ఆర్థిక శాఖ అధికారులు పీయూష్ కుమార్, జానకి, నివాస్‌తో శుక్రవారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కీలక సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అనంతరం ఆయన సూచనల ప్రకారం బడ్జెట్ రూపకల్పనపై అధికారులతో మంత్రి చర్చించారు.

ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి
సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

విజనరీ లీడర్ మన చంద్రన్న




సామాజిక న్యాయం

## గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్స్
## పర్యావరణ పరిరక్షణపై శ్రద్ధ

1. పర్యావరణ పరిరక్షణతో విమానాశ్రయ నిర్మాణాలు చేపట్టిన చంద్రబాబు
2. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు శ్రీకారం చుట్టింది చంద్రబాబు గారే
3. నవ్యాంధ్రలో భోగాపురం, కుప్పం, ఓర్వకల్లు, దగదర్తి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల నిర్మాణం
4. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం జరిగే సమయంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేశారు.
5. ఇప్పుడు జెట్ స్పీడ్‌తో భోగాపురం, ఇతర ఎయిర్ పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు మన చంద్రన్న



# ఉత్తమ పౌరసేవకు డేటా కీలకం



- అర్హులకే పథకాలు అందేలా ఆర్టీజీఎస్ ఉపయోగపడాలి
- పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ ఇచ్చే ప్రక్రియ మొదలవ్వాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- త్వరలో వాట్సాప్ ద్వారా వంద పౌర సేవలు
- సమీక్షలో వివరించిన ఐటీ మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వానికి రియల్ టైమ్ గవర్నెన్స్ అనేది ఒక ప్రధాన డాటా వనరుగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో శుక్రవారం రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ)ను సీఎం సమీక్షించారు. ఆర్టీజీఎస్‌లో జరుగుతున్న డాటా ఇంటిగ్రేషన్ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీజీ శాఖ కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్, ఆర్టీజీఎస్ సీఈఓ కె దినేష్‌కుమార్‌లు ఆర్టీజీఎస్ ద్వారా చేపడుతున్న డాటా ఇంటిగ్రేషన్ పనుల ప్రగతిని ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వంలో మొత్తం 40 శాఖలున్నాయని, 128 విభాగాధిపతుల వద్ద 178 డాటా ఫీల్డుల నుంచి 500 టీబీల డాటా లభ్యమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఆర్టీజీ అనేది ప్రభుత్వానికి రియల్ టైమ్ డాటా అందించే ఏకైక వనరుగా పనిచేయాలన్నారు. అన్ని విభాగాల్లోని డాటాను ఒక వేదికపైకి తీసుకొచ్చి అనుసంధానం చేసి, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను డాటా ద్వారా విశ్లేషించాలన్నారు. ఆర్టీజీఎస్ అనేది ప్రభుత్వానికి ఒక సదుపాయ సాధనంగా, అన్ని వేళలా సహాయకారిగా పనిచేయాలని సూచించారు. పౌరులు ఇప్పటికి కూడా తమకు కావాల్సిన ప్రాథమికమైన ధృవీకరణ పత్రాలు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, నివాసం, ఆదాయం, విద్యార్హత లాంటి ధృవీకరణ పత్రాల కోసం అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని ఈ విధానం మారాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తెచ్చి వారికి కావాల్సిన సేవలన్నీ సులభంగా అందేలా చేయనుందని, ఆ దిశగా పని చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 40 లక్షలమంది పౌరులకు సంబంధించి డాటా లేదని అధికారులు వివరించారు. ఈ డాటాను సత్వరం సేకరించి అనుసంధానించే చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని అన్ని గృహాలను జీపీఎస్ ద్వారా అనుసంధానం చేయాలని సూచించారు.

వాట్సాప్ ద్వారా ఈ నెలాఖరుకు వంద సేవలు పౌరులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నట్లు సీఎంకు ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ వివరించారు. అలాగే 90 రోజుల్లో విద్యార్థులు క్యూఆర్ కోడ్ ద్వారా తమ విద్యార్హత ధృవీకరణ పత్రాలు పొందేలా కూడా చర్యలు చేపడుతున్నామన్నారు. దీనికి సంబంధించిన పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. మార్చి నెలాఖరు నుంచి పూర్తి స్థాయిలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని లోకేష్ వివరించారు. డిజిటల్ సంతకం ఉన్న ధృవీకరణ పత్రాలు భౌతికంగా సమర్పించాల్సిన అవసరంలేదనే నియమనిబంధనలున్నప్పటికీ, అధికారుల్లో చాలా మందికి అవగాహన లేకపోవడంతో విద్యార్థులను, ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థులను ఫిజికల్ సర్టిఫికెట్లు పొందుపరచాలని చెప్తున్నారని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపైన ప్రజలు, అధికారులు అందరికీ అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. డాటా మొత్తం అనుసంధానించడం ద్వారా పాలనలోనూ, పథకాల అమలులోనూ పారదర్శకత పెరుగుతుందని, తద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందని సీఎం అన్నారు. ఈ దిశగా డాటా ఇంటిగ్రేషన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ తప్పని సరి చేసేలా చూడాలని, దానికి అనుగుణంగా ఉన్న సదుపాయాలపై కసరత్తు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఆధార్ లేకుండా ఉండకూడదని చెప్పారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యునిగా నియమితులైన తెలుగు దేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రెండు రోజుల క్రితమే బోర్డుమెంబర్‌గా బాధ్యతలు స్వీకరించిన నర్సిరెడ్డి..శుక్రవారం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను కుటుంబ సమేతంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. పవిత్రమైన మనసుతో చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తించాలని ఈ సందర్భంగా నర్సిరెడ్డికి సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.



## సంక్రాంతి నాటికి రహదారులపై గుంతలన్నీ పూడ్చాలి

### - అధికారులకు మంత్రి జనార్ధన్‌రెడ్డి ఆదేశం



అమరావతి (చైతన్యరథం): సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రహదారులను గుంతల రహితంగా మార్చాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రి చంద్ర బాబు ఉన్నారని, అందుకు అనుగుణంగా అధికారులు మరమ్మత్తుల పనులను వేగ వంతం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. విజయవాడలోని ఆర్ అండ్ బీ శాఖ ఈఎన్‌సీ కార్యాలయంలో మంత్రి ఆధ్వర్యంలో శుక్ర వారం ఆ శాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి సకాలంలో పనులు పూర్తి చేయడానికి ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలన్నారు. అలాగే రోడ్ల మరమ్మతులకు సంబంధించి రోజువారీ ప్రగతిని ఎప్పటికప్పుడు అంద జేయాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని, అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయాల న్నారు. పనుల నాణ్యతలో రాజీ పడకుండా చూడాలన్నారు. అలాగే మరమ్మతు పనులు చేయడానికి ముందుకు రాని కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడు పూడ్చిన గుంతలు పాడై పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్ అండ్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఈఎన్‌సీ నయిముల్లా, ఎస్‌హెచ్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాలువల్లో ఆక్రమణలు తొలగిస్తాం

- నెల్లూరు జిల్లాలో 7.77 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తాం
- సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మంత్రి నారాయణ
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లాలోని సాగునీటి కాలువలను బాగు చేయించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం జరిగిన సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మంత్రి నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కాలువలకు మరమ్మతు లు చేయించి, పూడిక తొలగించాలని పలువురు రైతు నాయకులు కోరారని తెలిపారు. రైతాంగం ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని కాలువలన్నింటినీ బాగు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత ఐదు సంవత్సరాల్లో ఒక్క కాలువలో కూడా పూడిక తీయలేదని, బిల్లులు మాత్రం చేసుకున్నారని మంత్రి తప్పుబట్టారు, కాలువల మరమ్మతుల టెండర్లు ఈనెల 18కి పూర్తవుతాయని, తరువాత పనులు ప్రారంభమవుతాయన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి నిధులు తీసుకొస్తామన్నారు. ఆక్రమణలు తొలగించి, కాలువలను వెడల్పు చేస్తామన్నారు. ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆక్రమణ తొలగింపుపై స్పెషల్ డ్రైవ్ కూడా నిర్వహిస్తామన్నారు. ఇటీవల జరిగిన సమీక్షలో కాలువల పనులు చేపట్టిన తరువాత డ్రోన్స్ ద్వారా వీడియో తీయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఆ మేరకు జిల్లాలో చేపట్టిన కాలువలు బాగుచేత పనులను వీడియో తీయించాలని కలెక్టర్‌కు మంత్రి సూచించారు. జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులందరం కలిసి కృషి చేసి ప్రతి ఎకరాకు నీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల్‌పై దృష్టి పెడతామన్నారు. కావలి, ఉదయగిరి కాలువలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రైతులకు నీరు అందే విధంగా చూస్తామన్నారు. సాగునీరు వృథా కాకుండా వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం సోమశిలలో 69 టీఎంసీలు, కండలేరులో 50 టీఎంసీలు నీరు అందుబాటులో ఉందని, సోమశిల ద్వారా 5 లక్షల 51 వేల ఎకరాలు, కండలేరు ద్వారా 2.26 లక్షల ఎకరాలు మొత్తం 7.77 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు.

### రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్నులు, కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని అధి కారులను రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధిశాఖల మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. శుక్రవా రం సాయంత్రం నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్లో కమిషనర్ సూర్యతేజతో కలిసి మంత్రి నారాయణ పలుఅంశాలపై మున్సిపల్ అధికా రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆదాయాన్ని పెంచేందుకు రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తద్వారా నగరంలో మరి న్ని అభివృద్ధి పనులుచేపట్టేందుకు అవకాశం ఉంటుం దన్నారు.

ఆస్తి పన్నులు, కుళాయి పన్నుల మొండి బకాయి లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రూరల్, సిటీ పరిధి లో రోడ్లపై గుంతలకు త్వరగా మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలో అనధికారి కంగా 7000 కి పైగా కొళాయి కనెక్షన్లు ఉన్నాయని, వీటిపై చర్యలుతీసుకోవాలని సూచించారు.అనంతరం నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన పలుఅభివృద్ధి పనుల పై అధికారులతో మంత్రి చర్చించారు. ఈ సమా వేశంలో అడిషనల్ కమిషనర్ ఓబులేసు నందన్, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు రామ్మోహన్,జానీ,తదితరులు పాల్గొన్నారు.

# సైకో మరిది... వదిన కాపురంలో చిచ్చు

- అంధుడి పొలంపై వైసీపీ రాబందుల కన్ను.. దొంగ పత్రాలతో దోపిడీ
- అభివృద్ధి పనులు అడ్డుకుంటున్న వైసీపీ నేతలు
- టీడీపీ నేతలకు బాధితుల మొర
- పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలి వచ్చిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, మంత్రి పార్థసారథి



అమరావతి (చైతన్యరథం): తల్లి తరువాత తల్లిలాంటి తనపైనే తమ మరిది పగబట్టి తమ కాపురంలో చిచ్చు పెడుతున్నాడని బాపట్ల జిల్లా చీరాల మండలం దేవాంగపురి గ్రామానికిచెందిన ఓ వివాహిత ఆవేదన వ్యక్తంచేసింది. ఈ మేరకు శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదుచేసింది.ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు మంత్రి కొలుసు పార్థసారథి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, టీడీపీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురుమూర్తి పాల్గొని వినతి పత్రాలు స్వీకరించారు.

ఐప్యాక్‌లో పనిచేసే తమ మరిది వైసీపీ కోసం ప్రచారం చేస్తూ నాడు ప్రత్యక్షంగా టీవీలకు దొరికాడని చెప్పింది. తన మరిది వైసీపీకి అనుకూలంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ఉంటాడని చెప్పింది. ఇప్పుడు తన కాపురంలో చిచ్చుపెట్టేందుకు యత్నిస్తున్నాడని వాపోయింది. తన పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నాడని, తన భర్తను తన నుండి వేరుచేసేందుకు కుట్ర చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. అదనపు కట్నం కోసం వేధిస్తూ అత్తమామలు చిత్రహింసలు పెడుతున్నారని ప్రాణ భయంతో పుట్టింటికి వచ్చి తన గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక టీడీపీ నేతలకు మొర పెట్టుకుంటున్నానని పేర్కొంది. తనకు న్యాయం చేయాలని వేడుకుంది.వినతిని స్వీకరించిన నేతలు విచారించి న్యాయం చేసేలా ఆ మహిళకు భరోసా కల్పించారు.

### కక్షతో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు.

ఓట్లు వేయలేదనే కక్షతో వైసీపీ నేతలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తక్కెళ్లపాడుకు చెందిన నందపాటి బసవయ్య ఫిర్యాదు చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో తమ గ్రామంలో రామచంద్రపాలెం వెళ్లే డొంక నుండి గుంటూరు ఛానల్ వరకు 300 మీటర్లు ఫోర్త్ ఫైనాన్స్ నిధులతో పైప్ లైన్ శాంక్షన్ జరిగిందన్నారు. దానిని తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంలో అప్పటి వైసీపీ ఎమ్మెల్యే తమ గ్రామంపై కక్ష గట్టి పనులను అడ్డుకున్నారన్నారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆగిపోయిన పైప్ లైన్ పనులను కొనసాగించాలని వేడుకున్నాడు.

అంధుడినని కూడా కనికరం లేకుండా కొందరు వైసీపీ నేతలు తనపై ఇబ్బందుల పాలు చేస్తున్నారని ప్రకాశంజిల్లా మార్కాపురానికి చెందిన బోయపాటి వెంకటరామయ్య నేతలకు ఫిర్యాదు చేశాడు. అంధుడనని హేళన చేశారని వాపోయాడు. గుడ్డినాకొడక నీకెందురా పొలం అని తిడుతూ తన పొలానికి నకిలీ పత్రాలు సృష్టించి వైసీపీ నేతలు కాటూరి నరసింహారావు, కాటూరి వెంకటేశ్వర్లు కబ్జాకు తెగబడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అధికారులకు లంచాలు ఇచ్చి పాస్ పుస్తకాలు తెచ్చుకున్నారని వాపోయాడు. వాస్తవాలు విచారించి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

సొంత ఊరిలో ఉపాధి లేక బ్రతుకు దెరువుకోసం దాదాపు 150 కుటుంబాలు విజయవాడ, మంగళగిరికి వలస వచ్చామని తమకు ఇక్కడ ఉపాధి అవకాశం కల్పించి ఆదుకోవాలని కర్నూలు జిల్లా ఆలంకొండ గ్రామానికి చెందిన పలువురు బాధితులు గ్రీవెన్స్ లో నేతలను వేడుకున్నాడు.

### ఎంపీడీవోను బదిలీ చేయండి

వైసీపీ నేతలకు తొత్తుగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓను బదిలీ చేయాలని అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి, పెద్దమండ్యం ప్రాంతాలకు చెందిన పలువురు టీడీపీ నేతలు కోరారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి పీఏగా వ్యవహరిస్తున్న హేమంత్ మండల ఎంపీడీఓకు బామ్మర్ది అవుతాడని వివరించారు. హేమంత్ ద్వారా వైసీపీకి ఎంపీడీఓ టీడీపీ, ప్రభుత్వ రహస్యాలు చేరవేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. హేమంత్ అరాచకాలు గత వైసీపీ ప్రభుత్వంలో చాలా దారుణంగా ఉండేవని వివరించారు. పది సంవత్సరాలనుండి తిష్టవేసిన ఎంపీడీవోను వెంటనే బదిలిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని వారు వెల్లడించారు.

- అనకాపల్లి జిల్లా మాకవరపాలెం గ్రామానికి చెందిన సత్యనారాయణ విజ్ఞప్తి చేస్తూ.. తాము తీర్థయాత్రలకు వెళితే 12.04.2023న తమ ఇంట్లో దొంగలు పడి 18 తులాల బంగారం, రెండు కిలోల వెండి ఖరీదైన వస్తువులు పోయాయని.. దొంగతనంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని.. తమకు న్యాయం చేయాలని నేతలను వేడుకున్నారు.
- కర్నూలు జిల్లా ఆలూరు మండలం హత్తిబెళగల్ గ్రామానికి చెందిన హెచ్. పి మల్లన్న గౌడ్ విజ్ఞప్తి చేస్తూ.. తనకు తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమిని ఎండోమెంట్ భూమిగా చూపిస్తున్నారని.. దాంతో భూమిపై హక్కులు లేకుండా ఉందని.. ఎండోమెంట్ నుండి తొలగించి భూమిని వారసత్వంగా చూపించాలని వేడుకున్నాడు.
- అన్ని దేవాలయాల్లో ఆలయ ట్రస్ట్ బోర్డులలో విశ్వబ్రాహ్మణులకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పించాలని ఏపీ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు నేడు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విన్నవించుకొన్నారు.
- తన తండ్రి కొనుగోలు చేసి తనకు వారసత్వంగా వచ్చిన భూమి కోర్టులో ఉండగా అక్రమార్కులు దౌర్జన్యంగా దున్నుతున్నారని...దీనిపై అధికారులు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని దయచేసి వారిపై చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం సానికవరం గ్రామానికి





# విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటాం






- మంత్రి సంధ్యారాణి హామీ
- అనారోగ్యంతో ఏడో తరగతి విద్యార్థి మృతి
- గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించిన మంత్రి, ఎమ్మెల్యేలు

కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం రావాడ రామభద్రపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంత్రి సంధ్యారాణి, జిల్లాలోని కూటమి ఎమ్మెల్యేలు శుక్రవారం సందర్శించారు. ఈ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న జీవన్ అనే విద్యార్థి అనారోగ్యంతో మృతి చెందటంతో మంత్రి, ఎమ్మెల్యేలు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులను, తోటి విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తరువాత విద్యార్థి కుటుంబ సభ్యులను మంత్రి సంధ్యారాణి పరామర్శించారు. అనారోగ్యంతో మరణించిన విద్యార్థి కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

# చెరువులో ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

## మంత్రి సవిత విచారం

అమరావతి (చైతన్యరథం): చెరువులో ఈతకు వెళ్లి బాపట్ల జిల్లాలో ఎనిమిదో తరగతి విద్యార్థి వరుణ్ తేజ్ మృతి చెందటం పట్ల రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత విచారం వ్యక్తంచేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దుద్దుకూరు బీసీ బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థి వరుణ్ తేజ్ హాస్టల్ పక్కనున్న జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. శుక్రవారం సాయంత్రం పాఠశాల విడిచి పెట్టిన తరవాత మరో ముగ్గురు విద్యార్థులతో కలిసి పక్కనున్న చెరువులో స్నానానికి వెళ్లాడు. వరుణ్ తేజ్ ఒక్కడే స్నానానికి చెరువులో దిగి, ఈత



రాకపోవడంతో నీటి మునిగి మృతిచెందాడు. విద్యార్థి వరుణ్ తేజ్ మృతి బాధాకరమని, బాధిత తల్లిదండ్రులకు మంత్రి సవిత సానుభూతి తెలియజేశారు. ఘటనపై దర్యాప్తు చేపట్టాలని బాపట్ల జిల్లా కలెక్టర్‌కు ఆదేశించామన్నారు. బాధిత విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి సవిత వెల్లడించారు.

# ప్రతిపక్షంలోకి వచ్చాక ప్రజాస్వామ్యం గుర్తొచ్చిందా?

- అధికారంలో ఉన్న ఐదేళ్లూ నియంతలా పాలన
- పదవి పోయాక పిచ్చి ప్రేలాపనలు
- తల్లి,చెల్లిని బూతులు తిట్టించి పైశాచికానందం
- జగన్ రెడ్డిపై మంత్రి పార్థసారథి ధ్వజం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ని నీచస్థితికి దిగజార్చింది వైసీపీ ప్రభుత్వమే అని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధి కారంలో ఉండగా అరాచక, నియంతృత్వ పాలన సాగించిన నేడు జగన్ మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మట్లాడుతుంటే ప్రజలు ఆశ్చర్యపోతున్నార న్నారు. ప్రతిపక్షంలోకి వచ్చే సరికి జగన్‌కు ప్రజా స్వామ్యం, ప్రశ్నించే గొంతులు గుర్తుకు వచ్చాయా అని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు. నియంత మాదిరిగా జీవిత కాలం వైసీపీకి జగన్ అధ్యక్షుడిగా ఉండాలని తీర్మానం చేయించుకున్నారు. కానీ ప్రజాస్వామ్యంలో అది సాధ్యం కాదని ఎలక్షన్ కమిషన్ చెప్పింది. రాష్ట్రం లో కొంత మంది పోలీసులను ఉపయోగించుకొని జగన్‌రెడ్డి చేసిన అరాచకాలను దేశ ప్రజలందరూ చూశారు. వైసీపీ అరాచకాలను ప్రశ్నిస్తున్నారని ఒక ఎంపీని అతి క్రూరంగా హింసించారు. ఇలాంటి ఘట న దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. జగన్ పాద యాత్రకు అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎలాంటి అడ్డంకు లు సృష్టించలేదు. కానీ టీడీపీ యువనేత లోకేష్ పాదయాత్రకు జగన్ అనేక అడ్డంకులు సృష్టించారు. వైసీపీ సోషల్ మీడియా నీచమైన పోస్టింగులు పెడుతోంది. సొంత తల్లి, చెల్లిపై కూడా వైసీపీ సోషల్ మీడియాలో నీచంగా పోస్టులు పెడితే కనీసం వారిపై చర్యలు తీసుకోలేదు. వైసీపీ నాయకులు అప్పటి ప్రతిపక్ష సభ్యులను బూతులు తిడుతుంటే జగన్ కనీసం ఖండించకుండా ప్రోత్సహించారు. వైసీపీ నాయకుడు



జోగి రమేష్ అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇంటిపై దాడికి వెళితే చర్యలు తీసుకోపోగా మెచ్చుకుని మంత్రి పదవి కట్టబెట్టారు. వైసీపీ హయాంలో లెక్కలేనన్ని దౌర్జన్యాలు చేశారు. బీసీలపై 300, ఎస్సీలపై 192, ఎస్టీలపై 58, మైనార్టీలపై 11, మహిళలపై 2027, టీడీపీ కార్యకర్తలపై 2005 దాడులు జరిగాయి. ఎన్నికల కోడ్ ఉన్న సమయంలోనూ 13 హత్యలు చేశారు. అసలు వైసీపీ ప్రభుత్వంలో నోటీసులు ఇచ్చి చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా ఎప్పుడైనా చర్యలు తీసుకున్నారా అని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు.

### సోషల్ మీడియా సైకోలపై కచ్చితంగా చర్యలు

సైకోలుగా మారి అరాచకవాదులుగా వ్యవహరిస్తున్న వైసీపీ సోషల్ మీడియా వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన 150 మంది టీడీపీ కార్యకర్తలపై, సోషల్ మీడియా వారిపై 100 కేసులు పెట్టి కనీసం మంచినీరు కూడా ఇవ్వకుండా హింసించారు. 70, 80 సంవత్సరాల వృద్ధులను కూడా చిత్రహింసలు పెట్టారు. వైసీపీ హయాంలో ప్రతిపక్ష నాయకులను హింసించడానికి సీఐడీని ఉపయోగించుకున్నారు తప్ప ప్రజలకు మేలు చేయడానికి ఉపయోగించలేదు. కుటుంబ సభ్యులపై నీచంగా మాట్లాడితే ఖండిస్తారా లేదా.. అనేది జగన్ సమాధానం చెప్పాలి. కూటమి ప్రభుత్వంలో కక్షపూరిత రాజకీయాలు, కక్షసాధింపులు ఉండవు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

---

# సత్యసాయి జిల్లాలో టూరిజంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



- మంత్రి సవిత వెల్లడి
- బుక్కపట్నం చెరువులో బోటింగ్ ప్రారంభించిన మంత్రి
- త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్‌లోనూ బోటింగ్ సౌకర్యం

బుక్కపట్నం (చైతన్యరథం): శ్రీసత్య సాయి జిల్లాలో టూరిజానికి పెద్ద పీటవేస్తు న్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత తెలి పారు.పుట్టపర్తి నియోజకవర్గంలోని మండ ల కేంద్రం బుక్కపట్నం చెరువులో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరే షన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బోటింగ్ ను మంత్రి సవిత శుక్రవారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సింధూరరెడ్డి,పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, ఉమ్మ డి అనంతపురం జిల్లా టూరిజం అధికారి జయకుమార్, తదితరులు పాల్గొన్నారు. బుక్కపట్నం చెరువులో బోటింగ్‌ను ప్రారం భించిన అనంతరం విలేకరులతో మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు పర్యాటక రంగానికి కూడా పెద్దపీట వేస్తు న్నారన్నారు.ఇందులో భాగంగా సత్యసాయి జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై తమ ప్రభు త్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలో లేపాక్షి, ప్రశాం తి నిలయం, తిమ్మమ్మ మర్రిమాను సహా ఎన్నోపర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్నారు. రాయలసీమలో అతి పెద్దదైన బుక్కపట్నం చెరువు కూడా సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోందన్నారు. ఈ నేపథ్యంలో మరింత మంది పర్యాటకులను ఆకట్టుకు నేలా బుక్కపట్నం చెరువులో బోటింగ్ నిర్వ హించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. సాయి ఆక్వా బోటింగ్ ఆధ్వర్యంలో 14 సీట్ల కలిగిన బోటుతో పాటు 4 పెడల్ బోట్లు, రిస్కీ బోటు ఒకటి నడుపుతున్నట్లు తెలిపారు. త్వరలో బుక్కపట్నం చెరువువద్ద ఫుడ్ కోర్టు కూడా ఏర్పాటు చేయబోతున్నా మన్నారు. సెలవు రోజుల్లో, పండగ దినా ల్లో కుటుంబంతో బుక్క పట్నం చెరువులో బోటింగ్ చేస్తూ సేదతీరవొచ్చునని మంత్రి సవిత తెలిపారు.

### త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లోనూ

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా పెనుకొండ మండలంలో ఉన్న గొల్లపల్లి రిజర్వాయర్‌లోనూ బోటింగ్ సదు పాయం కల్పించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఫుడ్ కోర్టుతో పాటు చిల్డ్రన్ పార్క్‌కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నా రు.జిల్లాకు పెరుగుతున్న సందర్శకుల తాకి డిని దృష్టిలో ఉంచుకొని లేపాక్షిలో వసతి కోసం రూమ్‌ల సంఖ్య పెంచడంతో పాటు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించబో తున్నామన్నారు. ఈ నెల 23న సత్యసాయి బాబా జయంతిని ఘనంగా నిర్వహించడా నికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్ల డించారు.

అనంతరం స్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తిని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి, టెంపుల్ టూరిజం సర్క్యూట్ అభివృద్ధికి, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్య లు తీసుకుంటున్నారని తెలిపారు. కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, యోగి వేమన మెమో రియల్,తిమ్మమ్మ మర్రిమాను, లేపాక్షి, తది తర ప్రాంతాలఅభివృద్ధికి కేంద్రరాష్ట్ర ప్రభు త్వాలు ప్రత్యేకప్రణాళికఅమలు చేస్తున్నాయ న్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్క పట్నం చెరువు వద్ద పర్యాటకులను మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుకు టూరిజం ఆధ్వర్యంలో విస్తృతంగా కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం రీజినల్ కో ఆర్డినేటర్ ఎన్.వెంక టేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



---

## ఏలూరు జిల్లాలో

# రెడ్ గ్రావెల్ అక్రమ తవ్వకాలు



- 20.95 ఎకరాల్లో 6 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా తరలింపు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం
- రెవెన్యూ, గనుల శాఖల విచారణలో బయటపడిన వాస్తవం

ఏలూరు (చైతన్యరథం): ఏలూరు జిల్లాలో అనుమతులు లేకుండా భారీగా రెడ్ గ్రావెల్ తవ్వకాలు జరిపినట్లు అధికారుల విచారణలో తేలింది. ద్వారకా తిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథపురం గ్రామంలో అనుమతులకు విరుద్ధంగా సాగిన రెడ్ గ్రావెల్ తవ్వకాలపై విచారణ చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు ఇవ్వడంతో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. జెకెమ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సంస్థ 20.95 ఎకరాల్లో ఏ విధమైన అనుమతులు లేకుండా 6 లక్షలకు పైగా క్యూబిక్ మీటర్ల రెడ్ గ్రావెల్ తవ్వకం సాగించినట్లు గుర్తించారు. ఇటీవల పవన్ కళ్యాణ్ దీపం 2 పథకం ప్రారంభం కోసం ఐ.ఎస్.జగన్నాథపురంలో పర్యటించారు. అక్కడి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొండ సమీపంలో భారీగా ఎర్ర మట్టి తవ్వకాలు సాగించినట్లు కనపడటంతో ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ తవ్వకాలపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ మేరకు విచారణ జరిపిన అధికారులు నివేదిక సమర్పించారు.

### నివేదికలో వివరాలివి...

జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి విచారణ నివేదిక చేరింది. ద్వారకా తిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథపురం గ్రామంలోని సర్వే నెంబర్ 425లో అనుమతులు పొందిన ప్రాంతంలో కాకుండా, ఎలాంటి అనుమతులు లేని 20.95 ఎకరాల్లో 6,15,683 క్యూబిక్ మీటర్ల రెడ్‌గ్రావెల్ తవ్వకం సాగించారు. అనుమతి ఉన్న చోట తవ్వకుండా మరో చోట తవ్వడం నిబంధనలకు విరుద్ధం. అలా తవ్విన రెడ్ గ్రావెల్ ను అనుమతి ఉన్న ప్రదేశాల నుంచి తవ్వినట్లు నమోదు చేసినట్లు గుర్తించారు. ఈ తప్పిదాలపై జెకెమ్ ఇన్ఫ్రా సంస్థకు నోటీసులు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి జిల్లా కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఇందుకు బాధ్యులైన రెవెన్యూ, గనుల శాఖల అధికారులకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నట్లు తెలియచేశారు. తవ్వకాలు సాగించిన ప్రదేశంలో భారీగా పచ్చదనం దెబ్బ తిని, జీవ వైవిధ్యానికి విఘాతం వాటిల్లిన విషయం ఉప ముఖ్యమంత్రి దృష్టికి వచ్చింది. ఈ అంశంపైనా అటవీ శాఖ అధికారులను విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.

# గిరిజన బతుకుల్లో వెలుగులు నింపుతాం

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి స్పష్టీకరణ
- సర్వేపల్లి నియోజకవర్గ గిరిజనం కోసం పరిష్కార వేదిక
- అర్జీలు స్వీకరించిన సోమిరెడ్డి, అధికారులు
- సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ



సర్వేపల్లి (చైతన్యరథం) నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని 39వేల మంది గిరిజనుల కోసం పరిష్కార వేదిక ఏర్పాటుచేసినట్లు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. గిరిజనుల్లో చాలా మందికి ఆధార్, రేషన్ కార్డులు లేవని, సుమారు 90శాతం మంది నిరక్షరాస్యులు ఉన్నారని చెప్పారు. పింఛన్ సమస్యలు కూడా ఉన్నాయని చెప్పిన ఆయన.. వీటన్నింటినీ పరిష్కరించేందుకే ఓవేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గిరిజనుల దుర్భర జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. నియోజకవర్గ పరిధిలోని వెంకటాచలం మండలం చెముడుగుంటలోని శ్రీడ్స్ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన గిరిజనుల ప్రత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కార వేదిక(గిరిజనుల సదస్సు)లో అర్జీలు స్వీకరించారు. వైసీపీ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడ పేరుకుపోవడంతో అర్జీలతో గిరిజనులు పోటెత్తారు. వేలాదిగా తరలివచ్చిన గిరిజనుల నుంచి ఎమ్మెల్యే సోమిరెడ్డి, కలెక్టర్ ఆనంద్, నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ(గతంలో ఐటీడీఏ పీఓ)తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారులంతా గిరిజనుల సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తున్నారన్నారు. గిరిజనుల విషయంలో ఎవరూ నిర్లక్ష్యం వహించకూడదు. గత ప్రభుత్వం 90శాతం కేంద్ర పథకాలను గిరిజనులకు అందకుండా ఆపేసింది. వాటిని సర్వేపల్లి గిరిజనులకు చేరవేస్తాము. గత ఐదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురైన గిరిజనులను ఆదుకుంటాం. స్థానికులకు లోన్లు మంజూరు చేస్తాం. పాఠశాలలను అభివృద్ధి చేస్తామని సోమిరెడ్డి తెలిపారు.

## రోల్ మోడల్‌గా సర్వేపల్లి

గిరిజనుల సమస్యల పరిష్కారంలో సర్వేపల్లిని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం. అమాయకులైన గిరిజనుల జీవితాల్లో మార్పుతేవడానికి కట్టుబడి ఉన్నాం. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఐటీడీఏను నిర్వీర్యం చేయడంతోపాటు సంక్షేమ పథకాలను నిలిపేశారు. అర్జీదారుల్లో అధిక శాతం మంది ఆధార్, రేషన్ కార్డులు, క్యాస్ట్ సర్టిఫికెట్లు లేని వారితోపాటు అర్హత ఉన్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారే. వాళ్లకు అన్ని పథకాలు అమలు చేస్తాం. నిధుల కేటాయింపులోనూ గిరిజన కాలనీలపై ప్రత్యేక దృష్టిపెడతాం. సమస్యల పరిష్కారంలో మొదటి ప్రాధాన్యత గిరిజనులకే. సర్వేపల్లి నియోజకవర్గంలో దాదాపు 45వేల మంది గిరిజన బిడ్డలున్నారు. అత్యంత పేదరికంలో ఉన్న గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టాం. ఐదు మండలాల నుంచి భారీ సంఖ్యలో గిరిజనులు తరలివచ్చారు. నేను వివిధ ప్రాంతాల్లో పర్యటించినప్పుడు గిరిజన బిడ్డల సమస్యలను చాలా దగ్గరగా చూశాను. ఒక్క పైనాపురం చిన్నసంఘంలోనే 66 కుటుంబాలు ఉంటే 44 కుటుంబాలకు ఆధార్ కార్డులు లేవు.. 19మందికి అర్హత ఉండి పింఛన్ రావడంలేదు. రాష్ట్రంలోని నిరక్షరాస్యుల్లో 90శాతం మంది గిరిజనులే. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వైసీపీ ప్రభుత్వంలో వారి భూములను కూడా కొందరు పెత్తందారులు కాజేశారు. అర్హత ఉన్నప్పటికీ అమాయకత్వంతో పాటు దళారుల జోక్యంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను గిరిజనులు పొందలేకపోతున్నారు. అత్యంత దుర్భర జీవితం గడుపుతున్న గిరిజనుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే ఈకార్యక్రమాన్ని చేపట్టామని సోమిరెడ్డి తెలిపారు.

## సమస్యలు పరిష్కరిస్తాం

గతంలో ఐటీడీఏ పీఓగా పనిచేసిన నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజకు గిరిజనుల సమస్యలు, వాటి పరిష్కారంపై సంపూర్ణ అవగాహన ఉంది. కలెక్టర్ ఆనంద్‌తో పాటు జిల్లాలోని అన్ని శాఖల ముఖ్య అధికారులు కూడా ఈ వేదికపై నుంచి గిరిజనుల వినతులు స్వీకరించడం శుభపరిణామం. ప్రతి సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారిని అందుబాటులో ఉంచాం. గిరిజనుల సమస్యల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యమైన అంశంగా తీసుకున్నాం. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా మన గిరిజనులకు కూడా ప్రయోజనం కల్పించేలా చర్యలు తీసుకుంటాం. వైసీపీ ప్రభుత్వం నిలిపేసిన గిరిజనుల పథకాలను తిరిగి మా ప్రభుత్వం అమలు చేస్తుంది. దేశమంతా అమలైన పథకాలను ఏపీలో మాత్రం గత వైసీపీ ప్రభుత్వం ఆపేయడం దుర్మార్గం. ఎన్నో అవాంతరాలను అధిగమించి గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు నెల్లూరుకు ఐటీడీఏ సాధించాను.. ఆ ఐటీడీఏను కూడా వైసీపీ పాలకులు నిర్వీర్యంచేసేశారు. 90శాతం వరకు సబ్సిడీపై పొందే పథకాలను కూడా కక్షకట్టి ఆపేశారు. చట్ట ప్రకారం తప్పనిసరిగా అమలుకావాల్సిన ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ ను కూడా తొక్కేశారు. ఇకపై అలా ఉండదు.. గిరిజనుల జీవితాల్లో వెలుగులు తెస్తామని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

## అన్ని పథకాలూ అందిస్తాం

వ్యవసాయం, ఉద్యాన పంటలకు సంబంధించిన అన్ని పథకాల్లోనూ గిరిజనులకు లబ్ధి చేకూరుస్తాం. విద్యాపరమైన సౌకర్యాలు కల్పించడంలోనూ ముందుంటాం. ప్రైవేటు కంపెనీలు, పారిశ్రామిక వేత్తలకు కొన్ని కాలనీలు దత్తత ఇచ్చి గిరిజన బిడ్డల అభ్యున్నతికి కృషి చేస్తాం. నేను కూడా మల్లికార్జునపురంతో పాటు పైనాపురం చిన్నసంఘాన్ని దత్తత తీసుకుంటున్నా. సీఎస్ఆర్,నుడా తదితర నిధుల కేటాయింపులో గిరిజన కాలనీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాం. వైసీపీ ప్రభుత్వంలో గిరిజనులను మోసం చేసి భూములు ఆక్రమించిన ఘటనలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం. గిరిజనుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కంకణం కట్టుకుని పనిచేస్తామని సోమిరెడ్డి ఉద్ఘాటించారు.

---

### నీ తల్లీచెల్లెళ్లను అవమానించాడని తెలిసీ ...

# నీచుడికి నీడనిస్తావా!

- ఇదేనా జగన్ నీ నైజం
- వర్రా రవీంద్ర రెడ్డిని వెనకేసుకు రావడం నీకే చెల్లింది
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం



అమరావతి (చైతన్యరథం): తన కన్నతల్లి, తోబుట్టువులపై అశ్లీలంగా పోస్టులు పెట్టిన సోషల్ మీడియా సైకో వర్రా రవీంద్ర రెడ్డి అత్యంత అమాయకుడని చెబుతూ అతడి కోసం ఎంతమంది లాయర్లనైనా పెడతాననడం జగన్ రెడ్డి నీచ నైజానికి అద్దం పడుతోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విరుచుకు పడ్డారు.

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వర్ల మాట్లాడుతూ జగన్ తల్లిచెల్లెళ్లపై వర్రా రవీంద్రా రెడ్డి పెట్టిన పోస్టులను ఒక్కొక్కటిగా చదువుతూ పలు ప్రశ్నలు సంధించారు.

జగన్ తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై నీతిబాహ్యమైన వ్యాఖ్యలు చేసిన వర్రా రవీంద్రారెడ్డిని జగన్ వెనకేసుకరావడం సిగ్గుచేటన్నారు. జగన్ తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై వర్రా రవీంద్రరెడ్డి పెట్టిన పోస్టులు అత్యంత అసభ్యకరంగా, జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. ఆ పోస్టులు షర్మిల చూస్తే కత్తితో నిన్ను పొడవనా? నేను పొడుచుకోనా? అని జగన్ పైకి దండెత్తుతుందనడంలో సందేహం లేదన్నారు. ఇంతటి జుగుప్సాకర వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని కాపాడదానికి జగన్ కు మనస్సెలా ఒప్పింది? అని ఆవేదన వ్యక్తం చేశారు. వర్రా రవీంద్ర మంచివాడని జగన్ ఏర్పాటు చేసిన సమావేశంలో అనడం సిగ్గుకే సిగ్గనిపించేలా ఉందని ఎద్దేవా చేశారు. తన తల్లి, చెల్లిపై పెట్టిన పోస్టులపై జగన్‌కు రక్తం ఉడికి ఉంటుందనుకన్నామన్నారు. కానీ అలా జరగలేదన్నారు. ఎవరికో పుట్టిన షర్మిలను జగన్ తన సొంత చెల్లిలా చూసుకున్నాడు అని వర్రా రవీంద్ర రెడ్డి పోస్టు పెడితే జగన్ ఈ విధంగా స్పందించడం చెల్లి పట్ల ఆయనకున్న అభిప్రాయం తెలుస్తోందన్నారు. జగన్ గతంలో దుర్మార్గం, దురాలోచనలతో ఎదుటివారిని మానసికంగా హింసించి శునకానందం పొందేవారన్నారు. ఆ దురాలోచనే జగన్ తల్లిని, చెల్లిని తాకాయన్నారు. అసభ్యకర పోస్టులు పెట్టినవారిని కాపాడడం కోసం కోట్లాది రూపాయలు ఖర్చుచేసి జగన్ వార్ రూమ్ పెట్టడం దుర్మార్గం అన్నారు. తల్లిని, చెల్లిని దూషిస్తే ఊరుకునేవారిలో జగన్ ప్రథముడని స్పష్టమయిందని అన్నారు. రాష్ట్ర పోలీసులు జగన్ పాలనకి అలవాటు పడ్డారన్నారు. వారు పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై ఈడ్చి వేధించి ఆయన మృతికి కారణమైంది వైసీపీ ప్రభుత్వమే అన్నారు. ఈ విషయం జగమెరిగిన సత్యం అన్నారు. పదహారేళ్ల దళిత మహిళను ఐదుగురు దుండగులు పోలీసు స్టేషన్ వెనుక గదిలో అత్యాచారం చేసి పోలీసు స్టేషన్ ముందు పడేస్తే జగన్ కు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదన్నారు. గతంలో జగన్ అండ్ టీమ్ చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్‌లను, చివరకు తమను కూడా తిట్టారన్నారు. వారి వారి కుటుంబాలను కూడా నిందించారు అయినా సహించి వదిలేశాం. జగన్ తల్లి, చెల్లిల గురించి బూతు పోస్టులు పెట్టిన వర్రా రవీంద్ర రెడ్డిని అరెస్టు చేయాలో? వద్దో జగనే చెప్పాలని నిలదీశారు. ఈ విషయం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో ఉగాండాలో ఉన్న ఒక కొడుకు సోషల్ మీడియాలో కదిరి ఎమ్మెల్యే ఓబుల్ రెడ్డి పనితీరును ప్రశ్నిస్తూ పోస్టు పెడితే 70 ఏళ్ల వృద్ధుడైన అతని తండ్రిని పోలీసులు అన్యాయంగా అరెస్టు చేసి హింసించారన్నారు. అప్పుడు జగన్ కు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. జగన్ తల్లీ చెలెళ్ల గురించి వర్రా రవీంద్ర పెట్టిన పోస్టులు చూసి ఇతరులకే జుగుప్సకలిగిస్తుంటే.. జగన్ మాత్రం మౌనం వహించడంలో మర్మమేమిటో తెలియాలన్నారు. పత్రికల్లో రాయడానికి, చదవడాకి కూడా ఇబ్బందికరంగా ఉండే పదాలు ఆ పోస్టుల్లో రాశారు. జగన్ కు ఓడిపోతేగానీ చట్టాలు, ప్రజాస్వామ్యం గురించి గుర్తుకు రావా అని నిలదీశారు. జగన్ ఆలోచనలు ఇతరులను మానసికంగా హింసించి, ఇబ్బంది పెట్టే విధంగా ఉంటాయన్నారు. పైశాచికం, రాక్షసానందం పొందడం జగన్ కు అలవాటన్నారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేస్తే అప్పుడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, స్వేచ్ఛ, పౌరసత్వం ఇవన్నీ ఇప్పుడు గుర్తుకొచ్చాయన్నారు. పోలీసు వ్యవస్థను జగన్ జేబు సంస్థగా వాడుకున్నారన్నారు. అవినాష్ కాన్వాయ్‌లో దొంగ కార్లు ఉన్నా పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్నారు. చంద్రబాబు పరిపాలనలో చట్టాలను ఉల్లంఘించొద్దని పోలీసు సోదరులను కోరుతున్నానన్నారు. తిరుపతి ఎస్పీ సుబ్బారావును జగన్ ములకన చేసి మాట్లాడారన్నారు. ఒక ఐపీఎస్ ఆఫీసర్ ని అలా మాట్లాడొచ్చా? పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్, ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఏం చేస్తోందని నిలదీశారు. ఎందుకు అతనిపై కేసు రిజిష్టర్ చేయలేదు అని అడిగారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు. కావున జగన్‌పై కేసు నమోదు చేయాలన్నారు.

జగన్ హయాంలో చట్టబద్ధంగా నడిచే చంద్రబాబుపైనే 20 కేసులు నమోదు చేశారు. చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. తప్పు చేసిన పోలీసులు సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలేది లేదని జగన్ సొల్లు మాటలు ఎవరికీ తెలియనివి కావన్నారు. న్యాయస్థానాలు జగన్ ని ఎందుకు ఇంత స్వేచ్ఛగా వదిలేశాయో అర్థం కావడంలేదు. 12 ఏళ్ల పాటు కేర్టుకు హాజరు కాకపోయినా జగన్ ని ఎందుకు కోర్టులు క్షమిస్తున్నాయో అర్థం కాకుండా ఉంది. %Why courts allowed to free move%. ఈ లిటిగేషన్ ఏంటో తెలియడంలేదు. జై చంద్రబాబు అన్నందుకు టీడీపీ అభిమాని పీక కోసేశారు. అప్పుడు జగన్ కు ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గుర్తుకు రాలేదు. జగన్ మానసిక స్థితి గురించి ఏమనుకోవాలో.. వైసీపీ నాయకుల విజ్ఞతకే వదిలేస్తున్నామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య చెప్పారు.

# గెలిచే దిక్కు లేక పోటీ నుంచి పరార్

- ఇదీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ తీరు
- శాంతి,భద్రతల సాకు హాస్యాస్పదం
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎద్దేవా

అమరావతి (చైతన్యరథం): ప్రజా మద్దతు లేక, గెలవలేమనే భయంతో వైసీపీ నేతలు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పుకున్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎద్దేవా చేశారు.

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటమిని ముందే ఒప్పుకొని గ్రాడ్యుయేట్ ఎన్నికల నుంచి వైసీపీ నేతలు పలాయనం చిత్తగించారని దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో ప్రజాస్వామ్యవాదులను వేధించి, హింసించి, అవమానించడం పరిపాటిగా మారిందన్నారు. ఈ సంఘటనలు మరచిపోలేనివన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. గతంలో టీడీపీ నాయకులు తుమ్మినా, దగ్గినా వారిపై కేసులు పెట్టిన చరిత్ర వైసీపీకే దక్కుతుందని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను బాయ్‌కాట్ చేస్తున్నామని వైసీపీ నాయకులు చెప్పడం ఓటమిని అంగీకరించడమేనని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయన్నారు. వాస్తవాలు తెలియని వైసీపీ నాయకులు అనవసరంగా గగ్గోలు పెడుతున్నారన్నారు. దురుద్దేశంతోనే వైసీపీ నాయకులు పోటీ నుంచి విరమించుకున్నారన్నారు. శాసనసభ సమావేశాలకు వైసీపీ నాయకులు రాకుండా పారిపోవడం వారి పలాయన వాదానికి నిదర్శనమన్నారు. వైసీపీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేస్తామంటే కావలసిన సౌకర్యాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఎందుకు పోటీ చేయడంలేదో అందరికీ తెలుసని అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శాంతియుతంగా ఎన్నికలు జరిగే పరిస్థితులు లేదనడం ఒక అభూత కల్పన అని పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగే పరిస్థితులు లేవని చెబుతున్నారు. ఆ వాతావరణం కల్పించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సత్తా ఉంటే బరిలోకి దిగి చాటుకోవచ్చని సవాలు చేశారు. గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయడం లేదని బాయ్ కాట్ చేస్తున్నామని వైసీపీ నాయకులు చెప్పడం వారిలోని ఓటమి భయాన్ని వెల్లడిస్తోందని అన్నారు.



దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజాస్వామ్యం రాష్ట్రంలో అమలౌతోందనే విషయం అందరికీ తెలిసన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయి. దురాలోచనతోను వైసీపీ నేతలు పోటీ నుంచి విరమించుకున్నారని వెల్లడించారు. వైసీపీ హయాంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల సమయంలో వైసీపీ నాయకులు అనేక అఘాయిత్యాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఎంత దారుణంగా ఎన్నికలు జరిగాయో ప్రజలంతా గమనించారన్నారు. టీడీపీ నాయకులకు చెందిన నామినేషన్ పత్రాలను చించేశారన్నారు. టీడీపీ తరపున పోటీ చేసే అభ్యర్థులను అనేక విధాలుగా బెదిరించారన్నారు. మాట వినకపోతే పోలీసులతో కార్యకర్తలపై దౌర్జన్యాలు, దమనకాండకు పాల్పడి అనేక చోట్ల ఎన్నికలను ఏకగ్రీవం చేసుకున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ నియామకాల్లో భాగంగా టెట్ పరీక్షలను నిర్వహించిందని గుర్తు చేశారు. త్వరలో డిఎస్సీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. త్వరలో పోలీసు సిబ్బంది నియామకం జరుగుతుందన్నారు. ఏపీపీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ తసరలోను జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కూడా కృషి జరుగుతోందని వెల్లడించారు. ఇటీవల మంత్రి నారా లోకేష్ అమెరికాలో పర్యటించి రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలను ఒప్పించారని వెల్లడించారు. దీని వల్ల లక్షలాది ఉద్యోగాలు కల్పించడానికి వీలవుతుందన్నారు. ప్రతి నెల 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, వృద్ధులకు పెన్షన్ ఇస్తున్నామన్నారు. ఉపాధ్యాయులకు పని ఒత్తిడి తగ్గించామన్నారు. వైసీపీ కుట్రలను మాని, గూడుపుఠానీలకు స్వస్తి పలికి ఎన్నికల్లో పోటీ చేయాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోటీచేయడానికి ప్రయత్నం చేయాలని జగన్‌ను కోరుతున్నామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో..

# కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయం

- ఎవరెన్ని కుట్రలు చేసినా అడ్డుకోలేరు
- ఓటమి ఖాయమని తెలిసే వెన్నుచూపిన వైసీపీ
- మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ ఉద్ఘాటన

అమరావతి (చైతన్యరథం): ఎవరెన్ని కుట్రలు పన్నినా, ఎన్ని ఎత్తుగడలు వేసినా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు వంద శాతం ఖాయమని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ ఉద్ఘాటించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ శాంతి,భద్రతలను సాకుగా చూపిస్తూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు., తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయటం లేదంటూ వైసీపీ నాయకులు ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎక్కడా విఘాతం కలగడంలేదు, కలగదు కూడా. ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు చక్కగా ఉన్నాయి.

పాల్వాయి గేటు పోలింగ్ బూత్‌లో ఈవీఎంను ధ్వంసం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సుకన్య ఫేమ్ అంబటి రాంబాబు, ఇలాంటి మరికొంత మంది వైసీపీ నాయకులతో ప్రెస్ మీట్ పెట్టించి పచ్చి అబద్ధాలు చెప్పించారు. కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తొలుత గౌతమ్ రెడ్డిని వైసీపీ ప్రకటించింది. ఈ నెల 6వ తేదీతో ఓటరు నమోదు ప్రక్రియ పూర్తయింది. ఓటర్ల నమోదు తీరు చూశాక ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవలేమని అర్థమయ్యే పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు వైసీపీ నేతలు ప్రకటించారు.



ఇందుకు కుంటి సాకులు చెపుతున్నారు. వైసీపీ గెలవకపోయినా.. టీడీపీ అభ్యర్థులు గెలవకూడదనేది జగన్ కుట్రపూరిత ఆలోచన. ఈ మేరకు వైసీపీ నాయకులు ప్రెస్‌మీట్ పెట్టి పోటీ చేయడంలేదని చెప్పారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ, పీడీఎఫ్ అభ్యర్థులతో పాటు తొలుత రంగంలోని దిగిన వైసీపీ ఇప్పుడు వెన్ను చూపడంలో అంతర్యం ఏమిటి? రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మంచి పాలన సాగిస్తుండటంతో టీడీపీ అభ్యర్థులపై ఓటర్లలో సానుకూలత కనిపిస్తోంది. దీంతో టీడీపీ గెలుపు ఖాయమని తేలటంతో వైసీపీ నాయకులు భయపడి పోటీనుంచి పారిపోయారని రామకృష్ణ ఎద్దేవా చేశారు.

### నిజం ఒప్పుకునే ధైర్యం లేకనే..

జగన్మోహన్ రెడ్డివన్నీ దొంగ మాటలు, అవినీతి కార్యకలాపాలే. జగన్ లాంటి అబద్ధాలకోరు బహుశ ఈ రాష్ట్రంలో ఎవరూ ఉండరమో. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడే ఆయన ఇలాకాగా చెప్పుకునే పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి పోటీచేసి రెండు వేల మెజార్టీతో గెలిచాడు. పులివెందుల ప్రాంతంలోనూ ఆయనకు మెజారిటీ వచ్చింది. దీన్నిబట్టి సొంత నియోజకవర్గంలోనే జగన్‌కి మద్దతు లేదనేది స్పష్టమవుతోంది. ఉత్తరాంధ్ర ఎన్నికల్లో వైసీపీ నాయకులు రూ. 30 కోట్లు ఖర్చు పెట్టినా ఉపయోగం లేకుండా పోయింది. ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థి రెండో స్థానంలో వచ్చాడు. టీడీపీ ఆలస్యంగా ప్రకటించిన అభ్యర్థి చిరంజీవిరావు 35 వేల మెజార్టీతో గెలిచాడు. వైసీపీ నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దొంగ ఓట్లను చేర్చుకున్నారు. ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ కొంతమంది అధికారుల్ని కడపకు తీసుకెళ్లి చదువురాని నిరుద్యోగుల్ని సైతం ఓటర్లుగా చేర్చడంతోనే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం వైసీపీ ఎత్తులు పారలేదు. దొంగ ఓట్లు చేర్చినప్పటికీ టీడీపీ మద్దతుతో పోటీ చేసిన రాం గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, చిరంజీవి రావులు బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిచారు. ఈ గెలుపును జీర్ణించుకోలేక సజ్జల రామకృష్ణ మా ఓటర్లు వేరే ఉన్నారని ఏదేదో మాట్లాడాడు. ఇప్పుడు కూడా ఓటమి ఖాయమని అర్థమయ్యే పోటీ నుంచి విరమించుకున్నారని రామకృష్ణ దుయ్యబట్టారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ఓటర్లందరూ ఉన్నారు. మీలో నిజాయితీ ఉంటే అబద్ధాలాడొద్దు, కుట్రలు చేయొద్దు. నిజంగా ఎందుకు పోటీ చేయడంలేదో చెప్పే ధైర్యం, దమ్ము లేవు. ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించేది టీడీపీ అనడం జగన్ అవివేకం. ఎమ్మెల్సీ ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతాయి. ఎన్నికల సంఘం వైసీపీని రద్దు చేయాలి. మీరు అధికారంలో ఉండి ఎన్ని కుట్రలు చేసినా, కొందరు పోలీసులను, అధికారులను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించినా 2023 మార్చిలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారని రామకృష్ణ గుర్తు చేశారు.

### 2029లోనూ వైసీపీ ఓటమి ఖాయం

ఎన్నికల్లో ఓడిపోతామని ఈవీఎంలను పగలగొట్టించిన చరిత్ర వైసీపీ నాయకులది. జగన్, పేర్ని నాని, ఇతర వైసీపీ నాయకులు కళ్లు తెరవాలి. 2029 ఎన్నికల్లో కూడా వైసీపీ నాయకులు కచ్చితంగా ఓడిపోతారు. సీఎం చంద్రబాబు నాయకత్వాన ఈ ప్రభుత్వం బ్రహ్మాండంగా పనిచేస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. చంద్రబాబు టీసీఎస్ కంపెనీని విశాఖపట్నానికి తీసుకొచ్చి 10 వేల ఉద్యోగాలు ఇప్పించబోతున్నారు. జగన్ బెదిరించి, పారిపోయేలా చేసిన లులూ కంపెనీ మళ్లీ వస్తోంది.

మంత్రి లోకేష్ అమెరికా వెళ్లి అనేక ఐటీ కంపెనీలను తీసుకొస్తున్నారు. అనేక పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. చంద్రబాబు అధికారంలోకి రావటంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కడుతున్నారు. రాబోయే రోజుల్లో రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణాలు పూర్తవుతాయి. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కచ్చితంగా ప్రజలకు మంచి చేస్తుంది. ప్రజల బాగు కోసం నిత్యం శ్రమిస్తుంది. కూటమి అభ్యర్థులైన కృష్ణా, గుంటూరు అభ్యర్థి రాజేంద్రప్రసాద్, గోదావరి జిల్లాల నుండి రాజశేఖర్‌లు ఘన విజయం సాధిస్తారు. ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఎన్జీవోలు, మహిళలు, యువకులు అందరూ ఇది మంచి ప్రభుత్వం అంటున్నారు. విజయవాడకు వరదలొచ్చినప్పుడు ఈ ప్రభుత్వం ఎలా స్పందించిందో అందరూ చూశారు. ఇలా ఇది మంచి ప్రభుత్వం అనడానికి అనేక నిదర్శనాలున్నాయని రామకృష్ణ వివరించారు.

# ప్రజాస్వామ్య హంతకుడు జగన్‌రెడ్డే?

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని, అన్యాయంగా తమపై కేసులు పెడుతున్నారంటూ ఎమ్మెల్యే జగన్‌రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. ప్రజాస్వామ్య హంతకుడు జగన్‌రెడ్డే. హిట్లర్, ఒక ముస్సోలినీ, ఈదీ అమీన్, కిమ్ ఆలోచనల ప్రతి రూప మే జగన్‌రెడ్డి. అహంకారంతో, ఫ్యూడలిస్టు స్వభావంతో పరిపాలన సాగించిన జగన్ ప్రజాస్వామ్యం గురుంచి మాట్లాడటం చూసి ప్రజాస్వామ్య వాదులు సిగ్గుతో తల దించుకొంటున్నారు. జగన్‌వంటి దుర్మార్గపు రాజకీయ నాయకుడిని ప్రజలు మునుపెన్నడూ చూసివుండరు. అధికారంకోసం వికృత ఆలోచనలు, శవాలు, అబద్ధాలే పునాదిగా జగన్ రాజకీయాలు చేస్తున్నారు. అత్యంత క్రూరుడుగా పేరుమోసిన గ్రీస్ రాజు డ్రాకోనియన్‌ను మించి జగన్‌రెడ్డి అరాచక, అకృత్యాల పాలన సాగిం చారు. నిజానికి జగన్‌రెడ్డి నరహంతక పాలనే సాగిం చారు. జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో చట్టాలు, లా-అండ్ ఆర్డర్ నిర్వీర్యమైంది. ప్రజాసామ్యం, రాజ్యాంగం, విలువలతో నాకు సంబంధం లేదు. నేను చేసిందే చట్టం, నేను చెప్పిందే రాజ్యాంగమన్న చందంగా నిరం కుశంగా వ్యవహరించారు. రాజ్యాంగమైనా, ప్రజా స్వామ్యమైనా, న్యాయవ్యవస్థ అయినా, మీడియా అయినా, ప్రతిపక్షాలైనా, ప్రజలయినా మా వెనక నడవాల్సిందే. మాకునచ్చిన విధంగా వ్యవహరించక పోయినా, మాకు అనుకూలంగా తీర్పులు రాకపోయినా సహించేది లేదన్న విధంగా వ్యవహరించిన జగన్మోహన్‌రెడ్డి.. ఇప్పుడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ మంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారు.

ప్రజాస్వామ్యం అన్న పదం జగన్ నోటివెంట తప్ప ఐదేళ్ల పాలనలో ఎక్కడా కనపడలేదు. రాజ్యాంగ వ్యతిరేక, చట్ట వ్యతిరేక, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో ప్రజాస్వామ్య వ్యవస్థనే పాతరేశారు. ఐదేళ్లు రాష్ట్రం రావణకాష్టంలా రగిలింది. దళితులకు, బీసీలకు, మైనార్టీలకు, మహిళలకు, నిద్రకరువైన పాలన, రాక్షసులే నయం అనుకునేలా పాలన సాగింది. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తున్నవారు 21వ శతాబ్దంలో వున్నామా? ఆటవిక యుగంలో వున్నామా? కిరాతక పాలనలో వున్నామా? అని ఆందోళన చెందారు ప్రజలు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీలపై, మహిళలపై దాడులు పెరిగి పోయాయి. సామూహిక హత్యలు, సామూహిక అత్యా చారాలు, మహిళలపై దాడులు జరగని రోజు లేదు. మాయ చట్టాలు తెచ్చి మహిళలకు రక్షణ కల్పిస్తున్నట్లు మహిళలను మభ్యపెట్టారు. శిరో ముండనాలు, హత్యాయత్నాలు, అక్రమ కేసులు, గృహనిర్బంధాలు, కక్ష సాధింపులతో జర్మనీలో నాజీల దురాగతాలను కళ్ళకుగట్టింది జగన్ పాలన. జాతీయ నేర గణాంకాల సంస్థ లెక్కల ప్రకారం దళితులు, బీసీలు, మహిళలుపై దాడులు పెరిగాయి. వారు బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి. ఇండియన్ ఫీనల్ కోడ్.. ఐపీసీని వైసీపీ పీనల్ కోడ్‌గా మార్చారు. దళిత యువకులకు పోలీసు స్టేషన్లలో శిరోముండనాలు చేశారు. రాజధానికి భూములిచ్చిన ఎస్సీ రైతులకు సంకెళ్లు వెయ్యడంవంటి చర్యలతో అరాచక, అనాగరిక పాలన సాగించారు. ఎస్సీ,ఎస్టీల హక్కుల పరిరక్షణ కోసంవున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టును దుర్వినియోగం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎస్సీల పైనే ప్రయోగించి కొత్త సంస్కృతికి శ్రీకారం చుట్టారు. న్యాయ వ్యవస్థకు పక్షపాతం అంటగట్టి తన తప్పులను, వైఫల్యాలను సమర్థించు కున్నారు. న్యాయమూర్తులపై దాడికి దిగారు. తాము అనుకున్నట్లు తీర్పులు రాకపోవడంతో న్యాయమూర్తులను దూషించడం, దురుద్దేశాలు ఆపాదించడం వంటి చర్యలు పతాకస్థాయికి చేరాయి జగన్ పాలనలో. విమర్శించే వారిపై పోలీసులు కేసులు పెట్టి వేధించడం వంటి చర్యలతో రాజ్యాంగం ప్రసాదించిన హక్కును కాలరాశారు. ప్రశ్నిస్తే సంకెళ్లు, ఎదురు తిరిగితే జైళ్ళు అన్న విధంగా వ్యవహరించారు. శాంతియుతంగా ప్రదర్శనలు, నిరసనలు జరిపే ప్రాథమిక హక్కు రాజకీయ పార్టీలకు, ప్రజలకు ఉంది. హింసకు తావులేకుండా వారి హక్కును వినియోగించుకునేలా పోలీసులు తోడ్పడాల్సి ఉంది. కానీ నిరంకుశంగా వ్యవహరించి వారి హక్కును కాలరాసేలా నాయకులను అక్రమ గృహ నిర్బంధాలతో శాంతియుత ప్రదర్శనలు అడ్డుకొని ప్రాథమిక హక్కులను కాలరాశారు. ప్రజలకు దన్నుగా నిలుస్తున్నవారిపై పోలీసులు దమన కాండ సాగించారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ, మానవీయ విలువలకు ప్రాధాన్యత లేకుండా చేశారు. పత్రికలకు ప్రకటనలు ఇవ్వడంలోను పక్షపాతంతో, స్వార్ధంతో వ్యవహరించారు. అటు రాజకీయ ప్రయోజనాల కోసం, ఇటు ఆర్థిక ప్రయోజనాల కోసం సొంత పత్రికకు, చానల్‌కు 70 శాతం ప్రకటనలు ఇచ్చి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఇతర మీడియా సంస్థలను నిర్వీర్యం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ప్రకటనలు ఇతర పత్రికలకు నిలిపివేశారు. పోలీసులను అడ్డగోలుగా ఉపయోగించి 3,500కు పైగా ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టారు. 2600 మందికిపైగా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. గతంలో చంద్రబాబుపై ఒక్క బాబ్లీ కేసు మాత్రమే ఉండేది. జగన్ హయాంలో 17 కేసులు పెట్టారు.



పవన్ కల్యాణ్‌పై 7 కేసులు పెట్టారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై 66 కేసులు పెట్టారు. సంగం డెయిరీలో అక్రమాలు జరిగాయని ధూళిపాళ్ల నరేంద్రను జైల్లో పెట్టారు. అక్రమ కేసుపెట్టి కొల్లు రవీంద్రను 50 రోజులకు పైగా జైలులో పెట్టారు. పులివెందులలో పోటీ చేసిన బీటెక్ రవిని ఏ కారణం చెప్పకుండా జైల్లో పెట్టారు. అధికారులపై దాడి చేశారంటూ కూన రవికుమార్‌పై కేసులు నమోదు చేశారు. ఫర్నిచర్ దుర్వినియోగం చేశారంటూ మాజీ స్పీకరు కోడెల శివప్రసాదరావుపై 18 కేసులు పెట్టారు. ఆ అవమానం తట్టుకోలేక ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. ప్రస్తుత హెూం మంత్రి, టీడీపీలోని ఎస్సీ నాయకురాలు వంగలపూడి అనితపై అప్పట్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. ఇప్పటి స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై అప్పట్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు అత్యాచారయత్నం కేసు పెట్టారు.

అప్పటి ఎంపీ రఘురామకృష్ణరాజును లాకప్‌లో పెట్టి చిత్రహింసలకు గురిచేసింది జగన్ సర్కారు. ఎంపీ అయిఉండి కూడా, ఐదేళ్లపాటు సొంత నియోజకవర్గంలోకి రాకుండా భయానకవాతావరణం సృష్టించారు. అమరావతిలోని రైతులను, మహిళలను కనీసం మనుషులుగా కూడా చూడలేదు. కేసులు, అరెస్టులు, సోషల్ మీడియాలో బూతులతో వారిని చిత్రహింసలు పెట్టారు. నోరెత్తాలంటే భయపడాలన్న నియంతృత్వ పోకడలతో చంద్రబాబును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేశారు. చంద్రబాబు అరెస్టు జరిగిన తర్వాత ఎనిమిది నెలల పాటు వైసీపీనే అధికారంలో ఉంది. కానీ, ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారు. రాష్ట్రంలో చట్టబద్ధ పాలనకు సమాధి కట్టి పోలీస్ రాజ్యం స్థాపించారు. గతంలో ఏ ప్రభుత్వం ఈవిధంగా నిరంకుశంగా, అప్రజాస్వామిక రీతిలో పరిపాలించలేదు. పోలీసు వ్యవస్థ వ్యవహరించిన తీరుపై హైకోర్టు తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. ప్రజల హక్కులను, స్వేచ్ఛను కాపాడటానికి పోలీసులు వున్నారుతప్ప, పొలిటికల్ బాస్‌లు చెప్పినట్లు వ్యవహరించడానికి కాదని, పోలీసు అధికారులను నియంత్రించలేకపోతే డీజీపీ రాజీనామా చేయాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు అవుతుందా? అని హైకోర్టు పదేపదే ప్రశ్నించడమంటే రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఎంత దారుణంగా వుందో ఆనాడు! జగన్ ఏలుబడిలో పత్రికా స్వేచ్ఛపై ఎన్నడూ లేనంతగా దాడులు జరిగాయి. రాష్ట్ర చరిత్రలో ఆవిధంగా జర్నలిస్టులపై, పత్రికలపై దాడులు అంతకు ముందెన్నడూ జరగలేదు. విలేకర్లపై హత్యాయత్నాలకు పాల్పడటం, పత్రికా కార్యాలయాలపై రాళ్ళ దాడులు చేయించడం వంటి ఫ్యాక్షన్ సంస్కృతి గతంలో ఎన్నడూ లేదు. ప్రభుత్వ నిర్వాకాన్ని ప్రశ్నిస్తే, విమర్శిస్తే, నిరశిస్తే తట్టుకోలేక విచక్షణారహితంగా ప్రజాస్వామిక హక్కుల పీక నులిమారు. తమతప్పులు ఎత్తి చూపే మీడియా ఉండకూడదు. తమ తప్పులు రాసే కలాలు, ప్రశ్నించే గొంతులు ఉండకూడదన్న విధంగా వ్యవహరిస్తూ రాజ్యాంగం ప్రసాదించిన మౌలిక హక్కులను కాల రాసారు. మీడియా గొంతు నులిమేందుకు జీఓ 2340 జారీ చేసింది జగన్ ప్రభుత్వం. మూర్ఖంగా మా పరిపాలన మా ఇష్టం అన్న విధంగా వ్యవహరించి ఆంధ్రప్రదేశ్‌ని అగాధంలోకి నెట్టారు. ఈవిధంగా అనేక ఉల్లంఘనలకు పాల్పడటమే కాకుండా అధికారాన్ని దుర్వినియోగం చేశారు. ప్రజాస్వామ్యంలో పాటించవలసిన కనీస సూత్రాలను, రాజ్యాంగబద్ధ పాలనను విస్మరించింది నియంతలా తాను అనుకొన్నవన్నీ చెయ్యడమే కాకుండా అపురూపంగా చూసుకోవాల్సిన విలువలను, వ్యవస్థలను, పౌరహక్కులను, భావప్రకటనా స్వేచ్ఛను కాలరాసి రాష్ట్రంలో అరాచకానికి, అశాంతికి తెరతీసిన జగన్‌రెడ్డి నేడు రాజ్యాంగం, ప్రజాస్వామ్యమంటూ నీతి సూత్రాలు వల్లిస్తున్నారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగహంతకుడైన జగన్‌రెడ్డికి పవిత్రమైన ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై మాట్లాడే హక్కులేదు అంటున్నారు ప్రజలు.

- నీరుకొండ ప్రసాద్

# జగన్ నోరు అదుపులో పెట్టుకో..

- ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని హెచ్చరిక
- సీఎం పదవి పొయ్యాక పిచ్చెక్కి మాట్లాడుతున్న జగన్
- గత ఎన్నికల్లో 11 సీట్లు వచ్చినా తీరు మారలేదు
- రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం
- టీడీపీ కార్యకర్తలందరూ పార్టీ సభ్యత్వం తీసుకోవాలి



ఒంగోలు (చైతన్యరథం): ప్రభుత్వ అధికారులపై వైసీపీ అధినేత జగన్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ హెచ్చరించారు. మళ్ళీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అధికారులను ఏదో చేస్తామని జగన్ రెడ్డి బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. వైసీపీ మళ్ళీ అధికారంలోకి రావటం అనేది ఓ కలగానే మిగులుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికలో వైసీపీకి జగన్ గట్టిగా బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేసినా జగన్ కు సిగ్గు రాలేదని విమర్శించారు. వైసీపీ సోషల్ మీడియా సైకోలు సొంత తల్లి, చెల్లిని అసభ్యంగా వేధిస్తే పైశాచిక ఆనందం పొందిన నీచమైన వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. సీఎం చంద్రబాబు కన్నెర్ర చేస్తే జగన్ రాష్ట్రంలో తిరగలేడన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్‌లో ఎటువంటి అవినీతికి జరగకపోయినా కావాలనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడి నిరాధార ఆరోపణలతో సీఎం చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేయించిన క్రూరుడు జగన్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతలు ప్రతిశాఖలోనూ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, త్వరలో వాటన్నిటినీ బయట పెట్టి వారిని జైలు పంపటం ఖాయం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నిరంతరం కష్టపడుతుంటే జగన్ ఓర్చుకోలేక పోతున్నారని బాలాజీ ఆక్షేపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకి ఆటంకం కలిగిస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తీసుకోవటం ఖాయమని స్పష్టం చేశారు. సీఎం పదవి పొయ్యాక జగన్‌రెడ్డి పిచ్చి పట్టి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా కొంతమంది అధికారులను గత ప్రభుత్వ వాసన వదలేదని, అలాంటివారు తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలేది లేదని బాలాజీ స్పష్టం చేశారు.

సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతూనే, కార్యకర్తలందరికీ అండగా ఉంటున్నారన్నారు. ప్రతి టీడీపీ కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసుకోవాలన్నారు. సభ్యత్వం ద్వారా వచ్చే బీమా ప్రమాద సమయాల్లో కార్యకర్తకి అండగా ఉంటుందని తెలిపారు.

# ఎవరు అడ్డుపడ్డా అభివృద్ధి ఆగదు

- మా ప్రయత్నాలకు అధికారుల సహకారం కూడా తోడవ్వాలి
- శంకర్ విలాస్ ఆర్ఓబి పూర్తి చేయడమే లక్ష్యం
- పారిశుధ్య నిర్వహణ సజావుగా సాగేలా చేస్తాం
- సమీక్ష సమావేశంలో అధికారులతో పెమ్మసాని



గుంటూరు (చైతన్యరథం): 'నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతినెల ఒక రివ్యూ సమావేశం ఏర్పాటు చేసుకుంటున్నాం. అందులో భాగంగా శంకర్ విలాస్ ఆర్ఓబి అభివృద్ధి డిజైన్లు, శ్యామల నగర్ వంతెన విస్తరణ, మంగళగిరిలో నిన్నటి మరులు ఎల్పి - 14 వంతెనతో పాటు నగరంలో చేపడుతున్న చెత్త సేకరణ తదితరాంశాలపై సంబంధిత అధికారులతో చర్చించాం.' అని పెమ్మసాని చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జీఎంసీ, రైల్వే, ఆర్ %డ% బి, ఎన్ హెచ్ ఏ ఐ(జాతీయ రహదారుల) శాఖ అధికారులతో గుంటూరు నగర అభివృద్ధి అంశాలపై గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ...'శంకర్ విలాస్ ఆర్.ఓ.బి వంతెన నిర్మాణానికి సంబంధించి నిర్మాణాల డిజైన్లపై పరిశీలనలపై చేశాం. జూలై 2026 కల్లా నిర్మాణం పూర్తి చేసే విధంగా అధికారులకు తెలియజేశాం. 25 అడుగుల ఎత్తున వంతెన నిర్మాణాన్ని 55 అడుగుల ఎత్తుకు చేపట్టేలా సూచనలు ఇచ్చాం. 900 అడుగుల వెడల్పు తో నిర్మాణం చేయించేయాలని ప్రయత్నిస్తున్నాం. రైల్వే అధికారులతో మాట్లాడి భూ సేకరణ కార్యక్రమాలను కూడా చేపడుతున్నాం. జీఎంసి పరిధిలో పారిశుధ్య నిర్వహణ లో భాగంగా ఎన్ని పుష్ కాట్లు, ఎన్ని ట్రాక్టర్లతో జరుగుతుంది అనే అంశంపై చర్చించాం. ఈ - ఆటోలు అందుబాటులోకి తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. మున్సిపల్ కార్మికులకు సంబంధించిన పిఎఫ్(ప్రావిడెంట్ ఫండ్) ఈ.ఎస్.ఐ సంబంధిత సమస్యల పైన సంబంధిత శాఖ అధికారులతో చర్చించాం. అందరిని ఒక చోటికి తీసుకువచ్చి ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటిపై సుదీర్ఘమైనటువంటి చర్చలు జరిపి సమస్యలు తీర్చే విధంగా నిర్ణయాలు తీసుకున్నాం.' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, మొహమ్మద్ నసీర్ అహ్మద్, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, కలెక్టర్ నాగలక్ష్మి, జీఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులతో పాటు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని కాజేసిన మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి

- కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ (చైతన్యరథం): చేంజ్ ఆఫ్ ల్యాండ్ పేరుతో సుమారు రూ. వంద కోట్లు విలువ చేసే స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు భూమి దోపిడికి తెరలేపడం జరిగిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు. బ్యాంకు పేటలో ఉన్న సత్తి గోపాలకృష్ణారెడ్డికు చెందిన స్థలంలో గృహ నిర్మాణ పేరుతో ఈ స్థలానికి బదులు శ్రీవిద్య కాలనీలో స్థలాన్ని ఇచ్చే విధంగా అక్కడ స్థలాన్ని తీసుకోవడంతో పాటు మున్సిపాలిటీకి అందజేయవలసిన స్థలాన్ని ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు కబ్జా చేయడం జరిగిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడలో బ్యాంకు పేట, శ్రీవిద్య కాలనీ ఎమ్మెల్యే కొండబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... సుమారు రూ. 100 కోట్లు విలువ చేసే స్థలాన్ని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు కాజేసారని, వారంపూడి కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరేలా బ్యాంకుపేటలో ఉన్న సత్తి గోపాలకృష్ణ రెడ్డి పేరు మీద ఉన్న స్థలంలో పేదలకు గృహాలు నిర్మాణం పేరుతో సత్తి గోపాలకృష్ణారెడ్డికి చెందిన రాగంపేట స్థలానికి బదులు శ్రీవిద్య కాలనీలో తలం ఇచ్చే విధంగా జీవో తీసుకువచ్చి విలువైన ప్రభుత్వ భూమిని కాజేసి దోచుకోవడం జరిగిందని, రాగంపేటలో ఉన్న స్థలంలో గృహాలు నిర్మించకుండా నేటికీ ప్రభుత్వానికి అందచేయకుండా ఆట స్థలాలుగా మార్చి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని, చేంజ్ ఆఫ్ ల్యాండ్ పేరుతో కాజేసిన చేసిన శ్రీవిద్య కాలనీ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందగా, రాగంపేట ప్రాంతం మాత్రం ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి, పేద ప్రజలకు ఇళ్ళు కట్టే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, బంగారు సూర్యావతి సత్యనారాయణ, పొంగా బుజ్జి, గదుల సాయిబాబా, చింతలపూడి రవి, ఒమ్మి బాలాజీ, ఆమన్ జైన్, రిక్కా లక్ష్మి, కోడూరి పెద్ద, రెడ్డనం సత్తిబాబు, పందిరి బాబీ, అమలకంటి బలరాం, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోనే దళితులకు సముచిత గౌరవం : ఎమ్మెల్యే జీవీ

- వినుకొండలో లెదర్ పార్కు ఏర్పాటుకు భూములు కేటాయిస్తాం
- లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యరావుకు ఎమ్మెల్యే జీవీ సన్మానం



వినుకొండ (చైతన్యరథం): ప్రస్తుతమే కాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే దళితులకు సముచిత గౌరవం, అవకాశాలు ఇచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. అవకాశాలతో పాటు దళిత, బహుజన ఉద్యమాలకు కొండంత అండగా పార్టీ నిలిచిందన్నారు. వినుకొండ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు పట్టణానికి వచ్చిన లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యరావును తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలసి ఆయన ఘనంగా సన్మానించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై నాయకులకు ఎమ్మెల్యే జీవీ, పిల్లి మాణిక్యరావు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యుడిగా అనేక పోరాటాలు, ఉద్యమాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి మాణిక్యరావు అని కొనియాడారు. ఎమ్మార్పీఎస్‌లో వివిధ హొదాల్లో పనిచేశాక తెలుగుదేశం సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి చంద్రబాబు నాయకత్వంలో పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరారన్నారు.ఏ బాధ్యత అప్పగించినా సమర్థంగా నిర్వహించారని పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా సేవలు అందించారని ప్రశంసించారు . అందుకే ఎంతో నిబద్ధతతో పార్టీకి పిల్లి మాణిక్యరావు అందించిన సేవలను గుర్తించే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం ఇచ్చారన్నారు. లెదర్ ఇండస్ట్రీస్‌ను భవిష్యత్తులో ఉన్నత స్థితికి తీసుకెళ్తారని, సీఎం చంద్రబాబుతో మాట్లాడే చొరవ ఉన్న వ్యక్తిగా, నిధులు తీసుకొచ్చి తప్పనిసరిగా వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. అవసరమైతే వినుకొండలో లెదర్ పార్కు ఏర్పాటుకు భూములు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. నిధులు తీసుకొస్తే ఎన్ని ఎకరాలు కావాలన్నా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. విలెదర్ ఇండస్ట్రీస్ వస్తే ఇక్కడ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పిల్లి మాణిక్యరావుకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు.

### టీడీపీలో స్వాతంత్ర్యం, స్వేచ్ఛతో పాటు అన్నీ ఉంటాయి : పిల్లి మాణిక్యరావు

అయిదేళ్ల వైసీపీ పాలనలో లిడ్ క్యాప్ మూలనపడిపోయి ఉందని, ఆస్తులను అన్యాక్రాంతం చేశారని, జగన్‌రెడ్డి భూములన్నీ లాక్కున్నారని, ఎక్కడా ఒక్క పరిశ్రమ పెట్టలేదని, ఎవరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే పరిస్థితి లేకుండా చేశారని లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యరావుకు వ్యాఖ్యానించారు. త్వరలోనే వివరాలు వెలికితీసి ఆ భూములు ఎక్కడ ఉన్నాయి? ఎవరు లాక్కున్నారు? వాటిని మళ్లీ ఏవిధంగా వెనక్కి తీసుకురావాలి? పరిశ్రమలు తీసుకురావడానికి ఎవరితో మాట్లాడాలో అధ్యయనం చేశామన్నారు. తిరుపతి సమీపంలో అవంతి లెదర్ పరిశ్రమ ఉందని, దాన్ని తెనాలికి చెందిన వ్యక్తి నెలకొల్పారని, లెదర్ పరిశ్రమపై ఆయన రూ.10 వేల కోట్ల టర్నోవర్‌తో నడుపుతున్నారని, ఇటీవలే ఆయన దగ్గరికి వెళ్లి లెదర్ పరిశ్రమ అభివృద్ధిపై చర్చించడం జరిగిందన్నారు. విజయవాడలో పెద్ద లెదర్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీలో స్వాతంత్ర్యం, స్వేచ్ఛతో పాటు అన్నీ ఉంటాయని, కష్టపడే ప్రతిఒక్కరికీ కూడా అవకాశాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు పఠాన్ ఆయుబ్ ఖాన్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీంఖాన్, టీడీపీ నాయకులు పివి సురేష్‌బాబు, సౌదాగర్ జానీ బాషా, గట్టుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

- రికార్డు స్థాయిలో సభ్యత్వాల నమోదుకు పిలుపు

మైలవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ... అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇచ్చిన రాజకీయ విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కొన్ని కుటుంబాలకు పరిమితమైన అధికారం పదవులను అందరికీ అందేలా చేసింది టీడీపీనే అన్నారు. టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి.. గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారన్నారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో మరింత విస్తృతంగా సభ్యత్వాలను నమోదు చేయాలన్నారు. వాట్సాప్, టెలిగ్రామ్, ఆన్‌లైన్‌లో టీడీపీ మెంబర్ షిప్ పొందవచ్చు. అలాగే రెన్యువల్ చేసుకోవచ్చున్నారు. టీడీపీ సభ్యత్వాన్ని మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ నుంచి... వాట్సాప్ ద్వారా అయితే **https://bit.ly/4eK2Lj5** లింక్‌ను, టెలిగ్రామ్ ద్వారా అయితే https://t.me/MyTDP_bot లింక్‌ను లేదా https://telugudesam.org/membership-2024-26/ వెబ్ సైట్ లింక్ ద్వారా ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవచ్చు అని వెల్లడించారు.

**హిందూపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు 35వ వార్డ్ ముదిరెడ్డిపల్లిలో తెలుగుదేశంపార్టీ 2024-26 సం" సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్రబాబు, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, తెలుగుదేశం నాయకులు నాగరాజు, చంద్రశేఖర్, క్లస్టర్ చంద్రమోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.**



# కాంగ్రెస్ కుట్రలతో దేశానికి ప్రమాదం

◆చక్రాలు, బ్రేకుల్లేని బండికి డ్రైవర్ సీటు కోసం పోటీ

◆పీఎం నరేంద్ర మోదీ విమర్శ

ధులె: మతపరమైన సంస్థలతో కలిసి కాంగ్రెస్ సాగిస్తున్న కుట్ర దేశ విభజనకు దారితీస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని విపక్ష కూటమి 'మహా వికాస్ అఘాడి'పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ఎంవీఏను చక్రాలు, బ్రేకుల్లేని బండిగా పోల్చారు. తప్పుడు పాలన, ప్రజలను దోపిడీ చేయడమే ఆ కూటమి ప్రధాన ఉద్దేశమని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో భాగంగా ధులేలో శుక్రవారం నాడిక్కడ ప్రధాని మాట్లాడుతూ, చక్రాలు, బ్రేకుల్లేని బండికి డ్రైవర్ సీటు కోసం పోటీ పడుతున్నారంటూ పరోక్షంగా సీఎం కుర్చీ కోసం విపక్ష కూటమిలో నేతలు మల్లగుల్లాలు పడుతున్నారని విమర్శించారు. "వారి (విపక్షాలు) లక్ష్యం ఒకటే. ప్రజలను లూటీ చేయడం. దేశంలోని గిరిజన తెగల మధ్య చీలికలు తేవడమే కాంగ్రెస్ ఎజెండా. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కేటగిరిలను ఒకరిపై మరొకరిని కాంగ్రెస్ రెచ్చగొడుతోంది. ఇండియాలో ఇంతకంటే పెద్ద కుట్ర ఉండదు. ప్రజలంతా ఐకమత్యంతో బలంగా ఉండాలి. ఐకమత్యమే



మహాబలం. ఇది అందరినీ ఏకతాటిపై ఉంచుతుంది" అని మోదీ పిలుపునిచ్చారు.

### అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం

మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రధాని ప్రశంసించారు. తిరిగి ఇదే ప్రభుత్వం ఏర్పడితే అభివృద్ధి పనులు ముందుకు దూసుకువెళ్తాయని చెప్పారు. మహాయుతి కూటమిలోని ప్రతి అభ్యర్థికి ప్రజల ఆశీస్సులు కావాలని, గత 2.5 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని కొనసాగించేందుకు తాను భరోసాగా నిలుస్తానని అన్నారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధిని సరికొత్త పుంతలు తొక్కిస్తామని వాగ్దానం చేశారు.

మహిళా సాధికారతతోనే 'వికసిత్ భారత్' సాధ్యమని మరోసారి ప్రధాని స్పష్టం చేశారు. మహిళా ప్రగతితోనే సమాజం పురోగమిస్తుందని, మహిళా సాధికారతకు ఉన్న అవరోధాలన్నీ తాను తొలగించానని, కేంద్ర విజన్‌ను మహాయుతి ప్రభుత్వం పరిపుష్టం చేస్తుందని చెప్పారు. లడ్కీ బహన్ యోజనను ఆపేందుకు విపక్షాలు కోర్టులకు కూడా వెళ్లాయని, వాళ్లకు అధికారం ఇస్తే ఆ స్కీమ్‌ను ఆపేస్తారని అన్నారు. ఎంవీఏ పట్ల ప్రతి మహిళ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలకు సాధికారత ఇవ్వడం వారికి ఇష్టముండదని, మహిళలపై ఆ నేతలు ఎలాంటి పరుషపదజాలం వాడుతున్నారో ప్రజలు చూస్తూనే ఉన్నారని పరోక్షంగా ఇటీవల శివసేన యూబీటీ ఎంపీ ఒకరు చేసిన వ్యాఖ్యలపై విమర్శించారు. కాగా, నాసిక్‌లోనూ ప్రధాని శుక్రవారనాడు ప్రసంగించనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 20న జరుగనుండగా, 23న ఫలితాలు వెలువడతాయి.

# భారత దౌత్యవేత్తలకు రహస్య మెమో!

న్యూఢిల్లీ: ఖలిస్థానీ సానుభూతిపరుడు నిజ్జర్ హత్య అంశంలో భారత్-కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ సామాజిక మాధ్యమాల్లో ఓ వార్త హల్చల్ చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారత దౌత్యవేత్తలకు కేంద్ర ప్రభుత్వం రహస్యంగా ఓ మెమో ఇచ్చారన్నది దాని సారాంశం. దీనిపై విదేశాంగశాఖ స్పందించింది. వైరల్ అవుతున్న ఆ మెమో నకిలీదని వెల్లడించింది. అసలేం జరిగిందంటే..

భారత విదేశాంగ పేరుతో ఇటీవల నెట్టింట ఓ మెమో చక్కర్లు కొడుతోంది. 2023 ఏప్రిల్ తేదీతో ఉన్న ఆ మెమోను మాజీ విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వత్రా జారీ చేసినట్లుగా ఉంది. కెనడాలోని ఖలిస్థానీ వేర్పాటువాదులను అణ్చుకునేందుకు భారతీయ మూలాలున్న గ్రూప్లతో ఓ బలమైన దళాన్ని ఏర్పాటు చేయాలని భారత దౌత్యవేత్త లను ఆదేశించినట్లు అందులో ఉంది. దీంతో ఇది కాస్త వైరల్‌గా మారింది.

ఈ క్రమంలోనే కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. 'అది నకిలీది. అలాంటి మెమో ఏదీ కేంద్ర ప్రభుత్వం జారీ చేయలేదని విదేశీ వ్యవహారాలకు చెందిన ఎక్స్టర్నల్ పబ్లిసిటీ అండ్ పబ్లిక్ డిప్లొమసీ విభాగం వెల్లడించింది. భారత దౌత్యవేత్తలకు హింసాత్మక నేరాలకు అంటగడుతూ తప్పుడు ప్రచారం జరుగుతోందని తెలిపింది.

అయితే, భారత్-కెనడా మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ ఈ మెమో వార్తలు చర్చనీయాంశమయ్యాయి. ఖలిస్థానీ అనుకూలవాది నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గతేడాది చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్ వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో ఢిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవల బ్రాంప్టన్లోని హిందూ ఆలయంపై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడి చేయగా.. భారత్ తీవ్రంగా ఖండించింది.



# సీజేఐ డీవై చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

న్యూఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఈనెల 10న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయనకు చివరి పనిదినం కావడంతో సుప్రీం ధర్మాసనం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపటి నుంచి సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్న మాట వాస్తవమని.. అయినప్పటికీ తాను వృత్తిపరంగా పూర్తి సంతృప్తిగా ఉన్నానని చెప్పారు.

మరోవైపు సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులలైన సంగతి తెలిసిందే. 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. 2025 మే 13 వరకు ఆయన సీజేఐగా కొనసాగనున్నారు.

# జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో మళ్లీ అదే తీరు..!

◆అధికరణం 370పై భిన్న వైఖరి



శ్రీనగర్: జమ్మూకశ్మీర్ శాసనసభ సమావేశాల్లో శుక్రవారం మళ్లీ అదే ఉద్రిక్తత కొనసాగింది. రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించాలంటూ అసెంబ్లీలో చేసిన తీర్మానంపై బీజేపీ నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఈవిషయంలో ప్రాంతీయ పార్టీలు, కమలం పార్టీ అవలంబిస్తోన్న భిన్నవైఖరి సభలో గందరగోళానికి కారణమైంది. దాంతో అరుపులు, తోపులాటలు, వాకౌట్లతో కార్యకలాపాలు స్తంభించాయి.

మరోవైపు, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సునీల్ శర్మ బీజేపీ మాట్లాడుతుండగా.. బారాముల్లా ఎంపీ ఇంజినీర్ రషీద్ సోదరుడు, అవామీ ఇత్తేహాద్ పార్టీ ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్ వెల్ వద్దకు దూసుకొచ్చి, ఆర్టికల్ పునరుద్ధరించాలని బ్యానర్ ప్రదర్శించారు. దాంతో భాజపా నేతలు జోక్యం చేసుకున్నారు. ఆ బ్యానర్ను లాగి, చించివేయడంతో అది కాస్తా తీవ్ర గందరగోళానికి కారణమైంది. ఖుర్షీద్‌తో పాటు బీజేపీ ఎమ్మెల్యేలను మార్షల్స్ బయటకు పంపివేశారు. తమ నేతలను మార్షల్స్ బయటకు పంపించడాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ వాకౌట్ చేసింది. ఈ పరిణామాల మధ్య సభ 15 నిమిషాలు వాయిదా పడింది. ఆ తర్వాత కూడా సభలో నిరసనలు కొనసాగాయి.

అధికరణాలు 370, 35ఏలను పునరుద్ధరించాలంటూ ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకువచ్చిన తీర్మానాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దానిని ఉపసంహరించుకోవాలని చేస్తోన్న డిమాండును స్పీకర్ తోసిపుచ్చారు.

# అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హెూదా కుదరదు

న్యూఢిల్లీ: అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హెూదా విషయంలో సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. దీనిని మైనార్టీ విద్యాసంస్థగా పరిగణించలేమంటూ 1967లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తాజాగా ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తోసిపుచ్చింది. అయితే, దీనికి మైనార్టీ హెూదా ఉండాలా? వద్దా? అన్న అంశాన్ని తేల్చేందుకు ఈ పిటిషన్లను కొత్త బెంచ్‌కు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ఈమేరకు 4.3 మెజార్టీతో తీర్పు వెలువరించింది.

1967లో అజీజ్ బాషా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో భాగంగా అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని కేంద్ర వర్సిటీగా పేర్కొంటూ అప్పటి ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించింది. అందువల్ల, దానిని మైనార్టీ విద్యాసంస్థగా పరిగణించలేమని నాడు వెల్లడించింది. కానీ, 1981లో ఏఎంయూ సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించడంతో ఈ విద్యా సంస్థకు మళ్లీ మైనార్టీ హెూదా లభించింది. అయితే, ఈ చట్ట సవరణను సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. ఏఎంయూకు మైనార్టీ హెూదా కల్పించే 1981 చట్ట నిబంధనను కొట్టివేస్తూ 2006 జనవరిలో తీర్పు వెలువరించింది. అనంతరం ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. 1967 నాటి ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును తోసిపుచ్చింది. అదే సమయంలో 2006 నాటి అలహాబాద్ హైకోర్టు తీర్పు చెల్లుబాటుపై నిర్ణయం తీసుకునేందుకు కొత్త బెంచ్ ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించింది. 1875లో మహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజీగా ఈ విద్యా సంస్థ ప్రారంభమైంది. ఆ తర్వాత 1920లో యూనివర్సిటీగా మార్చారు.



# మహిళల దుస్తులు మగవాళ్లు కుట్టకూడదు!

◆యూపీలో మహిళా కమిషన్ కొత్త ప్రతిపాదన

లక్నో: మహిళల దుస్తులను పురుషులు కుట్టకుండా నిరోధించాలని ఉత్తర్‌ప్రదేశ్ మహిళా కమిషన్ ప్రతిపాదన తీసుకొచ్చింది. అంతేకాదు మహిళల జుట్టు కత్తిరించే దగ్గర కూడా పురుష ఉద్యోగులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తమ ప్రతిపాదనల్లో పేర్కొంది. అవసరమైతే ఇలాంటి ప్రాంతాల్లో సీసీ టీవీ కెమెరాలను అమర్చాలని సూచించింది. ఇంతకీ ఇన్ని జాగ్రత్తలు దేని కోసం అంటే.. మహిళలను 'బ్యాడ్ టచ్' నుంచి రక్షించడమే దీని ముఖ్య ఉద్దేశం అని తెలిపింది.

ఇటీవల జరిగిన మహిళా కమిషన్ సమావేశంలో ఈ మేరకు ప్రతిపాదనలు తీసుకొచ్చింది. మహిళలు దుస్తుల కొలతలను మహిళా టైలర్లు మాత్రమే తీసుకోవాలని, ఆయా ప్రాంతాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన వచ్చిందని మహిళా సంఘం సభ్యురాలు హిమానీ అగర్వాల్ తెలిపారు.

మహిళలు ఎక్కువగా ఇలాంటి ప్రాంతాల్లోనే వేధింపులకు గురవుతున్నట్లు గుర్తించామన్నారు. టైలర్ షాపులు, సెలూన్ల వంటి వాటిల్లో ఆడవాళ్లు ఎక్కువగా వెళ్లే చోట మగవాళ్ల ధోరణి సరిగా ఉండటం లేదన్నారు. అయితే, ఈ విషయంలో అందరు మగవాళ్లను తప్పుపట్టలేమన్నారు. ప్రస్తుతం ఇది ప్రతిపాదన దశలోనే ఉన్నప్పటికీ ఇటువంటి నిబంధనలు తీసుకువచ్చేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామన్నారు.